/manamnews
www.manamnews.com

# మనం

తిరుపతి
మంగళవారం
15-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 221
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : చతుర్దశి మ.12.43 వరకు, నక్షత్రం: పుష్యమి, మ:01.58 వరకు, వర్జ్యం: తె.04.22-06.10 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.24 వరకు, రాహుకాలం: మ.03.29-05.04 వరకు



## ఉత్తరాదిలో వర్ష బీభత్సం

ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిపోయిన డిఫెన్స్ కాలేజీ

హిమాచల్‌లో ఆలయం కూలి

9 మంది మృత్యువాత

50కి చేరిన మృతులు

శిథిలాల కింద పలువురు చిక్కున్నట్లు గుర్తింపు

ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్న బియాస్ నది

సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు సీఎం వెల్లడి

**సిమ్లా, ఆగస్టు 14:** ఉత్తరాదిలో మరోమారు వర్షబీభత్సం సృష్టించింది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా గత 24 గంటల వ్యవధిలో మృతి చెందిన వారి సంఖ్య 50కి చేరినట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు మండి జిల్లాలోని సంబల్ గ్రామంలో వరద పొంగిపొరడంతో ఏడుగురు కొట్టుకు పోయినట్లు ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్విటర్లో పోస్టు చేసిన వీడియో వణుకుపుట్టిస్తోంది. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతకుముందు రెండు వేర్వేరు ..మిగతా 2లో



పంద్రాగస్టు వేడుకలకు..

# ఎర్రకోట సిద్ధం

### హర్ ఘర్ తిరంగాకు మోడీ పిలుపు



ఊరూవాడా మువ్వన్నెల రెపరెపలు

ఇంటిపై త్రివర్ణ పతకాల ఆవిష్కరణలు

### జాతీయ జెండాను ఎగురవేయాల్సిందే

త్రివర్ణ పతకాన్ని గౌరవించాల్సిందే

అగౌరవ పరిస్తే జైలు శిక్షతో పాటు జరిమానా

### పంద్రాగస్ట్ వేడుకలపై ఉగ్రకన్ను

ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం



జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

పదివేల మందితో ప్రత్యేకంగా బందోబస్తు

తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురికి ఆహ్వానం



పూర్తి వివరాలు 2 లో..

**న్యూఢిల్లీ, ఆగస్టు 14 (మనం న్యూస్):**

పంద్రాగస్టు వేడుకలకు దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట ముస్తాబయ్యింది. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేసారు. ఎనర్రకోట వేదికగా ప్రధాని మోడీ జాతికి సందేశం ఇవ్వనున్నారు. ఇందుకు అనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు చేశారు. స్వాతంత్ర్య దిన వేడుకలకు ఎర్రకోట అందంగా ముస్తాబయ్యింది. రకరకాల పూలతో ఆ ప్రాంతాన్ని సుందరంగా అలంకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలకు 10 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 1000 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెంచి అనుమానితులు ప్రతి ఒక్కరి కదలికలను క్షుణ్ణంగా గమనిస్తున్నారు. ఈ ఏడాది 20 వేలకు పైగా అధికారులు, పౌరులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. రాజ్‌ఘాట్, ఐటీవో, రెడ్ ఫోర్ట్‌తో పాటు ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఇదిలావుంటే ఈ వేడుకలకు కేంద్ర ప్రభుత్వం 1800మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించింది. పీఎంకిసాన్ పథకం లబ్దిదారులు సహా మొత్తం 1800 మంది ప్రత్యేక అతిథులు ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. దేశంలోని పలు రంగాలకు చెందిన వారిని కేంద్రం ..మిగతా 2లో



### చంద్రుడికి మరింత చేరువ..

కక్ష్యను తగ్గించి ప్రయోగిస్తున్న ఇస్రో

వచ్చే వారమే జాబిల్లిపై అడుగు!

సక్సెస్‌ఫుల్‌గా చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్

ఆదిత్యుడిపై పరిశోధనలకు ఇస్రో సన్నద్ధం

ఆదిత్య ఎల్1 ప్రయోగానికి త్వరలో శ్రీకారం

వివరాలు.. 2లో

## ఇందిరాగాంధీ స్టేడియంలో స్వాతంత్ర్య వేడుకలు



జెండా ఆవిష్కరించనున్న సీఎం జగన్

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు

**విజయవాడ, ఆగస్టు 14 (మనం న్యూస్):** విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు జరుగ నున్నాయి. సీఎం జగన్ జెండా ఆవిష్కరించి వందనం చేస్తారు. ఈ మేరకు భారీగా ఏర్పాటు చేశారు. అధికారులు ఏర్పాట్లను పరిశీలించి కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేడు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఫుల్‌డ్రస్ రిహార్సల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ సిసిఎల్‌ఏ కమీషనర్ జి. సాయిప్రసాద్, ప్రభుత్వ అదనపు కార్యదర్శి రేవు ముత్యాల రాజు, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు తదితరులు పరిశీలించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ..మిగతా 2లో



### కరోనాకు వ్యాక్సిన్ దొరికింది..

జగనోరాకి మందు దొరకలేదు

రాజకీయ కక్షలతో అరెస్టులు

ఒక్క వ్యక్తి వల్ల ఐదుకోట్ల మంది నష్టపోయారు

నారా లోకేశ్ 2

## భక్తుల ప్రాణ రక్షణే మాకు ముఖ్యం..

అందుకే ఈ నిర్ణయాలు

టిటిడి ఛైర్మన్

కంచె (ఫెన్సింగ్) ఏర్పాటుకు టిటిడి సిద్ధంగా ఉంది

అటవీశాఖలో సిబ్బంది నియామకానికి నిధులు



**తిరుమల, ఆగస్టు 14 (మనం న్యూస్):** భక్తుల ప్రాణ రక్షణే తమకు ముఖ్యమని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. అలిపిరి కాలినడక మార్గంలో చిరుత సంచారం నేపథ్యంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. కనుమ రహదారుల్లో జంతువులకు ఆహారం పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెట్ల మార్గంలో చెత్త వేసే దుకాణాల యాజమానులపై చర్యలు ఉంటాయన్నారు. 30 మీటర్ల దూరం కనపడేలా మెట్ల మార్గంలో ఫోకస్ లైట్లతో పాటు 500 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. మెట్లమార్గంలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటుకు టిటిడి సిద్ధంగా ఉందని.. ఈ మేరకు అటవీశాఖకు ప్రతిపాదనలు పెట్టామన్నారు. అయితే, ఏం చేయాలన్నా అటవీశాఖ ఆంక్షలు కఠినంగా ఉన్నాయన్నారు. అలాగే మెట్ల మార్గంలో వచ్చే ..మిగతా 2లో



### గాల్వాన్‌లో మళ్లీ అలజడి ?

అప్రమత్తమైన రక్షణశాఖ

**న్యూఢిల్లీ, ఆగస్టు 14 :** గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ..మిగతా 2లో

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

విద్యార్థుల ప్రయోజనాలు నెరవేర్చేలా విద్యావ్యవస్థ

లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని అధ్యయనం చేయాలి

చదువుకున్న వారికి విలువ ఇచ్చేలా సర్టిఫికెట్లు

జాబ్ ఓరియెంటెడ్ చదువులకు ప్రాధాన్యం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జోడించాలి

ప్రపంచస్థాయిలో విద్యాబోధనే లక్ష్యంగా అడుగులు

విద్యాశాఖపై సీఎం వైయస్ జగన్ సమీక్ష



**అమరావతి, ఆగస్టు 14 (మనం న్యూస్):** విద్యార్థుల ప్రయోజనాలు నెరవేర్చేలా, మన విద్యావ్యవస్థ అవసరాలను, విద్యార్థుల లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని అధ్యయనం చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. సాంకేతిక, ఆర్థిక, వ్యాపారం రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా ఉండాలన్నారు. దీనికోసం ఉపాధ్యాయుల సమర్థతను పెంచడం, సజావుగా వారు బోధనచేసేలా ఏంచేయాలన్నదానిపై ఆలోచనలు చే యాలన్నారు. ఉన్నత విద్య టీచింగ్, లెర్నింగ్‌లో ఏఐ వినియోగం తదిరతాలపై స్టడీ చేయాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు ఉన్నత విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై కార్యాచరణను సీఎంకు అధికారులు వివరించారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు కోర్సు చివరభాగంలో ఏఐలో ప్రాథమిక అంశాలపై బోధించేలా ఏర్పట్లు చేస్తున్నామన్నారు. ఏఐపై పరిశోధనకోసం యూనివర్శిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్టుగా వెల్లడించారు. బోధన, పరిశోధన, అసస్మెంట్‌ల్లో ఏఐ టూల్స్ వినియోగంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో ..మిగతా 2లో



### ఉత్తరాంధ్రలో అభివృద్ధి లేదు..

యువతకు ఉద్యోగాలు లేవు

విసన్నపేటలో వేస్తున్న వెంచర్లకు ఎలాంటి అనుమతి లేదు : పవన్ కల్యాణ్

**విసన్నపేట, ఆగస్టు 14 (మనం న్యూస్):** అనకాపల్లి జిల్లా విసన్నపేటలో భూములను జనసేన అధినేత పవన్ కల్యాణ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. 'విసన్నపేటలో వేస్తున్న వెంచరకు ఎలాంటి అనుమతి లేదు. వాళ్లు చట్టాన్ని ఉల్లంఘించి ..మిగతా 2లో

### మంచిమాట

మాతృ భూమి కోసం తమ, ధన, మాన ప్రాణాలను త్యాగం చేసిన వారెందరో.. మహానుభావులు.. అందరికీ వందనం

శుభోదయం

## చంద్రుడికి మరింత చేరువ..

శ్రీహరికోట, ఆగస్టు 14 : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చందమామపైకి ప్రయోగించిన చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్ విజయవంతంగా లక్ష్యం వైపు దూసుకెళ్తోంది. ఇప్పటికే భూ బాహ్య కక్ష్యను దాటించి స్పేస్‌క్రాఫ్ట్‌ను చంద్రుడి క్షక్ష్యలోకి పంపిన ఇస్రో శావేత్తలు.. ఇప్పుడు దానిని చంద్రుడికి చేరువ చేస్తున్నారు. ఇప్పటివరకు మూడు సార్లు చంద్రయాన్3 కక్ష్యను తగ్గించగా.. సోమవారం ఉదయం నాలుగోసారి కూడా సక్సెస్‌ఫుల్‌గా చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్ కక్ష్యను తగ్గించారు. దాంతో చంద్రయాన్3 మిషన్ చందమామకు మరింత చేరువైంది. ప్రస్తుతం చంద్రుడికి 150 కిలోమీటర్లు 177 కిలోమీటర్ల కక్ష్యలో చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్ ఉన్నది. ఈ నెల 16న ఉదయం 8.30 గంటలకు మరోసారి స్పేస్‌క్రాఫ్ట్ కక్ష్యను తగ్గించనున్నారు. దాంతో అది చంద్రుడికి 100 కిలోమీటర్ల సమీపంలోని కక్ష్యలోకి ప్రవేశిస్తుంది. అనంతరం చంద్రయాన్3 ల్యాండింగ్ మాడ్యూల్ ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి వేరుపడి చంద్రుడి ఉపరితలంపై దిగుతుంది.

## ఆదిత్యుడిపై పరిశోధనలకు ఇస్రో సన్నద్ధం

బెంగుళూరు, ఆగస్టు 14 : చంద్రుడి అధ్యయనం కోసం చంద్రయాన్ ప్రాజెక్టును చేపట్టిన ఇస్రో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం సిద్ధం అవుతోంది. ఇప్పటికే చంద్రయాన్3 స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా ప్రయోగించింది. ప్రస్తుతం ఆ స్పేస్‌క్రాఫ్ట్ చంద్రుడి కక్ష్యలో ఉంది. ఇక ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ .. మరో చరిత్రకు శ్రీకారం చుడుతోంది. త్వరలో సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్1 మిషన్‌ను చేపట్టనున్నది. అయితే ఆదిత్య ఎల్1 మిషన్‌కు చెందిన ఫోటోలను సోమవారం ఇస్రో విడుదల చేసింది. బెంగుళూరులో తయారైన ఆ శాటిలైట్ ఇప్పుడు శ్రీహరికోటకు చేరుకున్నది. తొలిసారి సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో సమాయాత్తమైంది. అయితే సెప్టెంబర్ మొదటి వారంలో ఆదిత్య ఎల్1ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.

## గాల్వాన్‌లో మళ్లీ అలజడి ?

(మొదటిపేజీ తరువాయి)

రక్షణ శాఖ అధికారులు వెంటవెంటనే తూర్పు లఢఖ్‌లో భారీగా బలగాలను మోహరించారు. పెద్ద ఎత్తున యుద్ధ సామాగ్రిని అక్కడికి చేరవేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఎయిర్ క్రాఫ్ట్‌ల ద్వారా వివిధ విభాగాల నుంచి దాదాపు 68 వేల మందికి పైగా సైనికులను లఢఖ్‌కు తరలించారు. అదేవిధంగా 90 యుద్ధ ట్యాంకులను, 330 ఇన్‌ఫాంట్రీ కాంబాట్ వెహికిల్స్‌ను, రాడార్ వ్యవస్థలను, ఆర్టిలరీ గన్స్‌ను, ఇంకా ఇతర సరంజామాను డిఫెన్స్ అధికారులు తూర్పు లఢఖ్ ప్రాంతానికి చేరవేశారు. గగనతలంలో గస్తీ కోసం మిగ్29, సూబీ30 ఓఐఎ యుద్ధ విమానాలను రంగంలోకి దించారు. మళ్లీ ఎలాంటి ఘర్షణ జరిగినా సమర్థంగా తిప్పికొట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని భారత రక్షణ శాఖకు చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. కాగా, 2020 జూన్ 15న తూర్పు లఢఖ్‌లోని గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. రెండు దేశాల సైనికాధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపిన అనంతరం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగాయి.

## ఉత్తరాదిలో వర్షబీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

ఘటనల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సోలన్ జిల్లాలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. శిమ్లా పట్టణంలోని దేవాలయం కూలిన ఘటనలో మరో 9 మంది మృతి చెందారు. 20కిపైగా మంది అందులో చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. తాజాగా వారిలో కొందరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆదివారం రాత్రి శిమ్లా పట్టణంలో కొండచరియలు విరిగిపడటంతో దానికింద 15 నుంచి 20మంది చిక్కుకున్నారు. ఫగ్లీ ప్రాంతంలో పదుల సంఖ్యలో ఇళ్లు బురదలో కూరుకుపోయాయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మొత్తం ఘటనల్లో ఇప్పటివరకు 50 మంది మృతి చెందినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. హిమాచల్లోని పరిస్థితులపై ఆరా తీసిన కేంద్ర హోం మంత్రి అమిత్షా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇళ్ల నుంచి ఎవరూ బయటకి రావొద్దని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు విజ్ఞప్తి చేశారు. నది ఒడ్డున నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారంతా వెంటనే ఖాళీ చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యాటకులెవరూ రాష్ట్రానికి రావొద్దని అన్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా గత 48 గంటల్లో కురిసిన వర్షాల దెబ్బకు బియాస్, దాని ఉపనదులు పొంగి పొర్లుతున్నాయి. మాన్, కునా ప్రాంతాలు తీవ్రం గా ప్రభావితమయ్యాయి. హమీర్పుర్లో భవనాలు దెబ్బతిన్నాయి. హిమాచల్ ప్రదేశ్లో ఈ సీజన్లో వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల రూ.7,020.28 కోట్ల నష్టం జరిగింది. జూన్ 24 నుంచి కురుస్తున్న వర్షాల్లో 257 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 32 మంది ఆచూకీ గల్లంతుకాగా.. 290 మంది గాయపడ్డారు.

## భక్తుల ప్రాణ రక్షణే మాకు ముఖ్యం..

(మొదటిపేజీ తరువాయి)

భక్తులను అప్రమత్తం చేయనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. దారిపొడవునా సూచిక బోర్డులు, లఘుచిత్రాలు ప్రదర్శిస్తామన్నారు. 12 ఏళ్లలోపు పిల్లలను కాలినడక మార్గంలో ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే అనుమతిస్తామని వివరించారు. పెద్దలకు రాత్రి 10 గంటల వరకు అనుమతి ఉంటుందన్నారు. కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖలో సిబ్బంది నియామకానికి అవసరమైన నిధులను టిటిడి సమకూరుస్తుందని వివరించారు. దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులను కాలినడక మార్గంతో పాటు ఏ దారిలో వచ్చినా అనుమతిస్తామన్నారు.

### కంచె వల్ల ఉపయోగం లేదు: శాంతిప్రియ

మరోవైపు తిరుమల నడకదారిలో వైల్ లైఫ్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయనున్నట్లు అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే తెలిపారు. ఇవాళ పట్టుబడిన చిరుత డీఎన్ఏ, రక్తం, వెంట్రుకలు నమూనా సేకరించినట్లు వివరించారు. నమూనా ద్వారా అది మనిషిని తిన్నదా? లేదా? అని నిర్ధారిస్తామన్నారు. ఈ మేరకు నమూనాలను ఐసర్కు పంపుతున్నట్లు వివరించారు. నడకదారిలో కంచె ఏర్పాటు కుదరదని.. దాని వల్ల ఉపయోగం లేదన్నారు. చెట్లను ఎక్కే చిరుత కంచెను సులువుగా దాటగలదన్నారు. ఎస్వీ జంతుప్రదర్శనశాలలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలను టిటిడి ఛైర్మన్ కరుణాకర్రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆమె తెలిపారు.

## పంద్రాగస్టు వేడుకలకు..

# ఎర్రకోట సిద్ధం



## హర్ ఘర్ తిరంగాకు మోడీ పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మరోసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమానికి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. గతేడాది 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దేశ పౌరులంతా ఇంటిపైన త్రివర్ణ పతాకాన్ని ఎగరేయాలని కోరారు. చాలా మంది దీనికి సానుకూలంగా స్పందించారు. ఇంటిపై జెండా ఎగరేశారు. ఫొటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు. వాట్సాప్ డిపిల్లో తిరంగా జెండాలు కనిపించాయి. ఈ సారి కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ప్రధాని కోరారు. దేశంతో ప్రతి ఒక్కరూ అనుబంధాన్ని పెంచుకోవాలని సూచించారు. ఆగస్టు 1315 వరకూ ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని చెప్పారు. ట్విటర్‌లో వరుస పోస్ట్‌లు చేశారు. సోషల్ మీడియా అకౌంట్‌లకు డీపీగా త్రివర్ణ పతాకాన్నే పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగానే అహ్మదాబాద్‌లో తిరంగా యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయ్యిందన్న అమిత్ షా...ప్రస్తుతం దేశ స్వేచ్ఛ కోసం పోరాడాల్సిన స్థితి ఏమీ లేదని వెల్లడించారు. తమకు దేశం కోసం ప్రాణాలర్పించే అవకాశం రాకపోయినా... దేశం కోసం జీవించే అరుదైన అవకాశం లభించిందని తేల్చి చెప్పారు. మాతృభూమి కోసం బతికే తమను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ కామెంట్స్ చేశారు. ప్రతి ఇంట్లోనూ దేశ భక్తి ఉప్పొంగాలని ఆకాంక్షించారు. అందుకే ప్రధాని మోదీ హర్‌ఘర్ తిరంగాతో అందరిలోనూ స్ఫూర్తి రగిలించారని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా దేశభక్తి ఉప్పొంగాలన్న కోరికతో ప్రధాని నరేంద్ర మోదీ గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటిపైనా త్రివర్ణ పతాకాన్ని ఎగరేయాలని పిలుపునిచ్చారు. చిన్నారుల నుంచి యువత వరకూ అందరిలోనూ దేశంపైన మమకారం పెంచాలన్నదే ఆయన లక్ష్యం. ఇవాళ వేలాది మంది ప్రజలు జాతీయ జెండాను పట్టుకుని నినాదాలు చేస్తుంటే ఆయన లక్ష్యం నెరవేరినట్టే కనిపిస్తోందని అమిత్ షా అన్నారు. గతేడాది హర్ ఘర్ తిరంగా ఉద్యమానికి భారీ స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండాలు ఎగరేసి ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేశారని అన్నారు. మరికొందరు సెల్ఫీలు దిగి మిగతా వాళ్లకూ స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. ఈ స్వాతంత్య్ర దినోత్సవం రోజున కూడా గుజరాత్‌లోనే కాకుండా దేశమంతా ఇలానే త్రివర్ణ పతాకాలతో నిండిపోవాలని అన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేకంగా ఆహ్వానిం చింది. సర్పంచులు, ఉపాధ్యాయులు, నర్సులు, రైతులు, మత్స్యకారులు, కార్మికులు, ఖాదీరంగ శ్రామికులు సహా అనేక రంగాలవారిని ఆహ్వానించామని కేంద్ర వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త పార్లమెంటును నిర్మించిన కూలీలు, జాతీయ అవార్డు పొందిన పాఠశాల ఉపాధ్యాయులు, సరిహద్దు రోడ్ల సంస్థ కార్మికులు, అమృత్ సరోవర్, హర్ ఘర్ జల్ యోజన ప్రాజెక్టుల కోసం సహాయం చేసినవారు, పనిచేసినవారు, పీఎంకిసాన్ యోజన లబ్దిదారులు 50 ఈ ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో ఉన్నారు. వీరంతా ఎర్రకోట వద్ద జెండా వందనంలో పాల్గొంటారు. ఢిల్లీ ఎర్రకోటలో జరిగే ఈ వేడుకలకు తెలంగాణాకు చెందిన పలువురు సామాన్యులకు అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని రైతు ప్రగతి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ప్రైవేట్ లిమిటెడ్ లబ్దిదారులు, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ లోని భూసంపాడు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్‌తోపాటు హైదరాబాద్‌లోని సెంట్రల్ ఫిషర్మెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఈ వేడుకలకు హాజరుకానున్నారు. ఢిల్లీలో జరిగే స్వాతంత్య వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడంపై కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన వ్యవసాయదారుల ఉత్పత్తి సంఘం ఛైర్మన్ సంద మహేందర్, ఆదిలాబాద్ జిల్లా గుండాలకు చెందిన భూసంపద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ జూన గణపతిరావు, సెంట్రల్ ఫిషర్మెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు జనార్దన్ గంగపుత్ర సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశం వస్తుందని అనుకోలేదన్నారు. శ్రీకాకుళం జిల్లా పొందూరుకు చెందిన కార్మికులు స్వాతంత్యద్రిన వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. ఇద్దరు నేతలన్నలకు ప్రధాని కార్యాలయం నుంచి ఆహ్వానం అందింది. పొందూరకు చెందిన 50 ఏళ్ల బల్ల భద్రయ్యకు, జల్లేపల్లి సూర్యకాంతానికి ఆహ్వానం అందింది. 35 ఏళ్ల నుంచి నేత పని చేస్తున్న భద్రయ్య 100 కౌంటర్ బంగారు అంచు కలిగిన పంచెలు నేయడంలో దిట్ట. సూర్యాకాంతం దారం తీయడంలో మంచి పనిమంతురాలు. భద్రయ్య తన భార్య లక్ష్మి, సూర్యకాంతం ముగ్గురు కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. వీళ్ల ముగ్గురు ఎర్రకోటలో జరిగే వేడుకకు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. మాజీ ప్రధానులు, ఇతర దేశాల ప్రతినిధులు కూర్చునే చోట వీరికి సీట్లు కేటాయించారు.

## పంద్రాగస్ట్ వేడుకలపై ఉగ్రకన్ను

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : నేడు ఢిల్లీలోని బహిరంగ ప్రదేశాలు, భద్రతా సంస్థలే లక్ష్యంగా పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్ర సంస్థలు విధ్వంస కుట్రకు తెరలేపాయనే వార్తలు కలకలం రేపాయి. దీంతో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. నిఘా సంస్థల హెచ్చరికలతో ఢిల్లీ అంతటా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడంతో నగరవ్యాప్తంగా ఢిల్లీ పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. దేశ రాజధాని ప్రాంతంలోని రైల్వే స్టేషన్లు, విదేశీ సంస్థలు సహా బహిరంగ ప్రదేశాల్లో దాడులకు ఉగ్ర సంస్థలు టార్గెట్‌గా ఎంచుకున్నాయని వార్తా కథనాలు వెల్లడించాయి. ప్రముఖ రోడ్లు, రైల్వే ఆస్తులు, ఢిల్లీ పోలీసుల కార్యాలయాలు, ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం వంటి లక్ష్యాలను లష్కరే, జైషేలు ఉగ్ర దాడుల కోసం ఎంచుకున్నాయని తెలిసింది. ఉగ్ర సంస్థల కుట్ర సమాచారం వెల్లడికావడంతో నిఘా సంస్థలు అప్రమత్తమయ్యాయి. దాదాపు 10000 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో ఉండగా, వేయి ఫేషియల్ రికగ్నైజేషన్ కెమెరాలు, యాంటీ డ్రోన్ సిస్టమ్‌లు, ఇతర నిఘా పరికరాలను రంగంలోకి దించారు. 15న ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగించే ఎర్రకోట పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.

## జాతీయజెండాను ఎగురవేయాల్సిందే

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : ప్రతి ఏడు ఆగస్టు 15వ తేదీన భారత స్వాతంత్య దినోత్సవాన్ని జరుపు కోవడం పరిపాటి. ఇందుకోసం చిన్నా పెద్ద తేడాలేకుండా జండాలు కొనుగోలు చేస్తారు. కాగితాలు, ప్లాస్టిక్ తో తయారుచేసిన జెండాలు కొన్ని కోట్ల కొద్దీ తయారవుతాయి, అమ్ముడవుతాయి. వీటిని కొనుగోలు చేసేవరకు సరే కానీ, ఆ తరువాత ఈ జెండాలు రహదారుల మీదా, చెత్తబుట్టల దగ్గరా దర్శనమిస్తుంటాయి. ఎంతో గౌరవించాల్సిన జెండాను ఇలా ఎవరైనా చెత్తబుట్టలో కానీ, రహదారులమీద కానీ ఇష్టానుసారంగా పారేయడం చట్టరీత్యానేరం. చాలామంది తెలిసీ తెలియక జెండా విషయంలో తప్పులు చేస్తుంటారు. జెండాలు పట్టుకుని సెల్ఫీలు దిగాక ,ఆ తరువాత జెండాను పారేస్తుంటారు. పొరపాటున ఇలా ఎవరైనా జెండాను రహదారుల మీద, చెత్తబుట్టలలో పడేస్తుంటే అది జాతీయ జెండాను అగౌరవపరిచినట్టు అవుతుంది. దీనికి మూడేళ్ళ జైలు శిక్ష, జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అలా జరగకుండా ఉంటాలంటే.. జెండాను పాతిపెట్టడం, లేదా జెండాను దహనం చేయాలి. ఈ రెండింటికి కూడా నిబంధనలు ఉన్నాయి. పాడైపోయిన జెండాను పాతిపెట్టడానికి మొదట పాడైన జెండాలను సేకరించాలి. వీటన్నింటిని మడతపెట్టి ఒక చెక్కపెట్టెలో పెట్టి భూమిలో పాతిపెట్టాలి. ఆ తరువాత కొద్ది నిమిషాల పాటు మౌనం పాటించాలి. జెండాను నేరుగా భూమిలో పాతిపెట్టడం చట్టరీత్యా నేరం. జెండాను భూమిలో పాతిపెట్టడమే కాకుండా దహనం కూడా చేయవచ్చు. దీనిప్రకారం జెండా దహనానికి శుభ్రమైన ప్రాంతాన్ని ఎంచుకోవాలి. అక్కడ మంట వేయాలి. జెండాలను సరిగ్గా మడతపెట్టి మండుతున్న అగ్ని మధ్యలో ఉంచాలి. జెండాను దహనం చేసేటప్పుడు దాని చివరల నుండి అగ్గిలో కాల్చడం చట్టరీత్యా నేరం. సగౌరవంగా మడతపెట్టి మరీ దహనం చేయాలి. జెండాలను పాతిపెట్టినా, దహనం చేసినా ఒక వీరుడికి ఎలా అయితే అంతిమవీడ్కోలు చెబుతారో అలాగే జెండాకు కూడా వీడ్కోలు చెప్పాలి. అలాగే జాతీయ జెండాలను ఏ ప్రదేశాల్లోనూ అలంకరణ కోసం ఉపయోగించకూడదు. త్రివర్ణపతాకంతో దేన్నీ కవర్ చేయడానికి ఉపయోగించకూడదు. హ్యాండ్ కర్చీఫ్ లు, లోదుస్తులు వంటి వాటిపై జాతీయ జెండాను ముద్రించకూడదు, అలాంటివి చేసి వాడకూడదు. త్రివర్ణపతాకాన్ని నడుముకింద ధరించే ఎలాంటి దుస్తులపైనా రూపొందించకూడదు. ఇవి తెలుసుకుని జెండాలను వాడాల్సి ఉంటుంది.

## విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)

ఏఐని ఒక కోర్సుగా ప్రమోట్ చేస్తామని పేర్కొన్నారు. దీనికోసం తీసుకుంటున్న చర్యలనూ వెల్లడించారు. ఏఐ ప్రాథమిక అంశాలపై అవగాహన పెంపొందించేలా సమగ్రమైన ఫౌండేషన్ కోర్సును అందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు. బైలింగువల్, డిజిటల్ కంటెంట్ రూపంలో ఈ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరణ ఇచ్చారు. ప్రపంచస్థాయి సంస్థలతో మమేకం అయ్యి ఏఆర్, వీఆర్ కంటెంట్‌ను, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయడంతోపాటు, పరిశోధనలో బోధనా పద్ధతులను, క్లాస్ రూం మేనేజ్‌మెంట్, వ్యక్తిగతంగా నేర్చుకునే విధానాలకోసం ఏఐని వినియోగించుకునే దిశగా అడుగులువేస్తున్నామని వెల్లడించారు. ఏఐ దాని అప్లికేషన్ల వినియోగంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. యూనివర్శిటీలో మూడు రకాల జోన్లను అభివృద్ధిచేస్తామని వెల్లడించారు. ఉన్నత విద్యలో మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల్లో విద్యార్థులకు శిక్షణపై సీఎంకు వివరాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ..ఏఐలో మరిన్ని అంశాలను నేర్చుకునేందుకు వీలుగా ఇంటర్నేషనల్ అకడమిక్ కమ్యూనిటీలో ప్రసిద్ధ సంస్థలను భాగస్వామ్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పైలట్ పద్ధతిలో వివిధ సంస్థల కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం ఇచ్చారు. ఆ తర్వాత పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఏఐలో క్రియేటర్లుగా మారడం ఎలా అన్నది మరొక ప్రధాన అంశమన్నారు. అందుబాటులో ఉన్న ఏఐని వాడుకుని దాన్ని బోధనలో, సబ్జెక్టు పరిజ్ఞానాన్ని పెంచుకోవడంలో వినియోగించుకోవాలన్నారు. ఉన్న సబ్జెక్టులను మరింత మెరుగ్గా నేర్చుకోవడానికి కూడా ఏఐని వినియోగించుకోవాలన్నారు. కొత్త తరహా సబ్జెక్టులను నేర్చుకునేందుకూ ఏఐని వినియోగించుకోవాలని సూచించారు. అధ్యాపకుల కొరత, కంటెంట్ల కొరతను నివారించడానికి ఏఐ వినియోగపడుతుందన్నారు. దీనిపైన కూడా ప్రధానంగా దృష్టిపెట్టాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. పాఠశాల విద్యలో కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో మెరుగైన విద్యా విధానాలు అందాలన్నారు. దీనిపై పరిశీలన, అధ్యయనం చేయాలన్నారు. విద్యార్థుల ప్రయోజనాలు నెరవేర్చేలా, మన విద్యావ్యవస్థ అవసరాలను, విద్యార్థుల లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ అధ్యయనం చేయాలన్నారు. ఏపీలో ఒక విద్యార్థి పదోతరగతి సర్టిఫికెట్ తీసుకున్నా, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ తీసుకున్నా వాటికి ప్రపంచంలో ఎక్కడైనా.. విలువైనదిగా ఉండాలన్నదే లక్ష్యమని సీఎం అన్నారు. సాధారణ ఆలోచనలతో కాకుండా మెరుగైన ఆలోచనలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించే పక్రియ కొనసాగాలన్నారు. సృజనాత్మకత పెంచేందుకు నిరంతరం కృషిచేస్తున్నామన్న సీఎం, విద్యావిధానం జాబ్‌ఓరియెంటెడ్‌గా ఉండాలన్నారు.

## ఇందిరాగాంధీ స్టేడియంలో స్వాతంత్య్ర వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంగళగిరి ఏపిఎస్పి బెటాలియన్ చెందిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అతుల్‌సింగ్ నోడల్ అధికారిగా, విజయవాడ నగరపోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా సమన్వయ అధికారిగా, ప్రోటోకాల్ డైరెక్టర్ యం బాలసుబ్రహ్మణ్యం రాష్ట్ర సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారు. ఐపిఎస్ అధికారులు ఎస్ యం విశ్వనాదన్ పెరేడ్ కమాండర్‌గా, పి.వి. హనుమంతు పెరేడ్ సెంకండ్ కమాండ్‌గాను, రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్ ఎస్వి రమణ పెరేడ్ అడ్జుంటెట్‌గా వ్యవహరిస్తారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్, విజయనగరం, ఏపిఎస్పి 5వ బెటాలియన్ ఏపిఎస్పి వెంకటగిరి 9వ బెటాలియన్, ఏపిఎస్పి కడప 11వ బెటాలియన్, ఏపిఎస్పి విశాఖపట్నం 16వ బెటాలియన్ పోలీసులు, ఎన్‌సిసి బాలురు, ఎన్‌సిసి బాలికలు, ఏపి స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్, ఏపి స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, సైనిక వెల్ఫేర్ బృందాలు కవాతులో పాల్గొనున్నాయి. బ్రాస్‌బ్యాండ్ విభాగంలో ఏపిఎస్పి కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతరపురం, హైదరాబాద్ ఏపియునిట్‌కు చెందిన పోలీస్ సిబ్బంది, మంగళగిరి ఏపిఎస్పి బెటాలియన్‌కు చెందిన సిబ్బంది, పైపు బ్యాండ్‌ను ప్రదర్శించనున్నారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర డిజిపి కె.వి. రాజేంద్రనాద్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్ జవహర్‌రెడ్డిలు, న్యాయమూర్తులు, రాష్ట్ర, జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు వేడుకలకు హాజరు కానున్నారన్నారు.ఇందుకు సంబంధించిన ఫుల్‌డ్రస్ రిహార్సల్స్‌ను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ సిసిఎల్‌ఏ కమీషనర్ జి. సాయిప్రసాద్, ప్రభుత్వ అదనపు కార్యదర్శి రేవు ముత్యాల రాజు, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలావుంటే సమాచార శాఖ కమీషనర్ టి. విజయకుమార్ రెడ్డి.పజాప్రతినిధులు అధికారులు ప్రజలను ఆకట్టుకునేలా ప్రభుత్వ పథకాల శకటాలను తీర్చిదిద్ది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలని సమాచార శాఖ కమీషనర్ టి. విజయకుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఉత్తరాంధ్రలో అభివృద్ధి లేదు..

(మొదటిపేజీ తరువాయి)

పనులు చేస్తున్నారు. ఉత్తరాంధ్ర భూములను వైకాపా నేతలు దోచుకుంటున్నారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధి లేదు, యువతకు ఉద్యోగాలు లేవు. ఉపాధి కోసం ఉత్తరాంధ్ర యువత ఎక్కడెక్కడికో వలస పోతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత అధికారులకు లేదా? ఉత్తరాంధ్ర దోపిడీ గురించి మాట్లాడే వారే లేరు'' అని పవన్ అసహనం వ్యక్తం చేశారు.

## కరోనాకు వ్యాక్సిన్ దొరికింది..

తాడికొండ, ఆగస్టు 14 (మనం న్యూస్): 2019 తర్వాత రాష్ట్రానికి రెండు వైరస్లు వచ్చాయని.. ఒకటి కరోనా, రెండోది జగనోరా అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ దొరికిందని.. జగనోరాకు ఇంకా మందు దొరకలేదని వ్యాఖ్యానించారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా తాడికొండలో ఆడిటర్లతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిటర్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. సీఐడీ ద్వారా ప్రభుత్వ వేధింపులను ఆడిటర్లు నారా లోకేశ్ దృష్టికి ఆడిటర్లు తీసుకెళ్లారు. చార్డెడ్ అకౌంటెంట్లపై సీఐడీ ద్వారా ప్రభుత్వం కేసులు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడిటర్లు, చార్టెడ్ అకౌంటెంట్లకు సంబంధం లేని వ్యవహారాల్లో కేసులు పెట్టారని.. రాజకీయ కక్షలతో అరెస్టులు చేశారని లోకేశ్కు తెలిపారు. అరెస్టుల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ రాజకీయాలు, వృత్తి వేర్వేరని.. కానీ వైకాపా ప్రభుత్వం ప్రతి దాన్నీ రాజకీయంగానే చూస్తోందన్నారు. మార్గదర్శిపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధిస్తోందని విమర్శించారు. ''రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే చాలా బాధగా ఉంది. జగన్ సీఎం కాగానే ప్రజావేదిక కూల్చడంతోనే విధ్వంసం మొదలుపెట్టారు. అమరావతిని నాశనం చేశారు. కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయి. ఆడిటర్లకు రాష్ట్రంలో పనిలేకుండా పోయింది. ఒకే ఒక్క వ్యక్తి వల్ల రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది నష్టపోయారు. అమరరాజా వంటి కంపెనీలను బయటకు గెంటారు. కులం అంటగట్టి మరీ పారిశ్రామికవేత్తలను వేధించారు. రానున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయం. అభివృద్ధితో పాటు సంక్షేమం మా విధానం. అభివృద్ధి చక్రాల ఆధారంగా సంక్షేమం బండి నడవాలి. తెదేపా హయాంలో 120 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. అప్పులు చేసి సంక్షేమం విఫలమైన విధానం. తెదేపా అధికారంలోకి వచ్చాక ఈజ్ ఆఫ్ డూయింగ్తో పాటు కాస్ట్ ఆఫ్ డూయింగ్ ఉండేలా చర్యలు తీసుకుంటాం'' అని లోకేశ్ చెప్పారు.

## జగ్గారాజపల్లి వార్డు సభ్యురాలుగా బుజ్జమ్మ ఏకగ్రీవం



శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 14, మనం న్యూస్: మండలంలోని జగ్గరాజు పల్లి పంచాయతీ ఐదవ వార్డు మెంబర్ కు ఎన్నికలు నిర్వహించారు. వైయస్సార్ పార్టీ సానుభూతిపరు రాలు వై బుజ్జమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు దామతొట్టి ముని ఆధ్వర్యంలో జగ్గరాజు పల్లి పంచాయతీ అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు తెలిపారు. వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు దామ తొట్టి ముని మాట్లాడుతూ 2024 సంవత్సరంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి అఖండమైన మెజారిటీతో గెలుపొందాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు రెడ్డి పల్లి మురళి. చుక్కల కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ ఆదేశాలతో స్పందించిన అధికారులు



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్ : తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు ద్వారా ఎస్సీ భూములు ఆక్రమించి న వెంకటేష్ ఆచారి కుటుంబం పై వెంటనే చర్యలు తీసుకొని అక్రమంగా పొందిన భూమిని రద్దు పరిచి బాధితులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఆదేశాలు జారిచేసింది. ఈ మేరకు స్పందించిన శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి వెంటనే శ్రీకాళహస్తి మండల తాసిల్దార్ వారికి ఆదేశాలు జారీ జేశారు.నారాయణపురం సచివాలయ పరిధిలో ఉన్న గుం ట కింద పల్లి దాకలా సర్వేనెంబర్ 8-1 విస్తీర్ణం రెండు ఎకరాల 95 సెంట్లు సర్వే నెంబర్ 8-3 విస్తీర్ణం రెండు ఎకరాల 98 సెంట్లు గల భూమిని శ్రీకాళహస్తి మండలం టిఎంఏ కండ్రిగకు చెందిన వెంకటేష్ ఆచారి అనుచరుల మీద ఉన్న భూమిని రద్దుపరిచి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించడం జరిగింది.దీంతో జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, బాధితులుమెరుమ్ పరంధామయ్య, మల్లం సునంద,మెరుశీ సాయమ్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ద్రావిడా యూనివర్సిటీ సంబంధించి నా మట్టి నా దేశం కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 2 ఆధ్వర్యంలో గుడిపల్లి మండలం అగరం పంచాయతీలోని ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కేంద్రమైన అగరంలో శుక్రవారం ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రెండవ యూనిట్ కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అగరం పంచాయతీకి చెందిన ఆదర్శ పాఠశాలలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల మొక్కలను నాటారు. అంతేకాక నా మట్టి నా దేశం కార్యక్రమానికి చెందిన ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ద్రవిడ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... మొక్కలు నాటడం ద్వా రా పర్యావరణ కాలుశ్యాన్ని రూపుమాపాలని, పల్లెలు పచ్చగా ఉంటే దేశం సిరి సంపదలతో తులతూగుతుందని ,మొక్కలు నాటడం వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ చేపట్టాలని వారు కోరారు .పిల్లలు నాటే ప్రతి మొక్క రాబోవు తరానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్ యశోద మాట్లాడుతూ... నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె తెలిపారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయి కిషోర్ మాట్లాడుతూ మొక్కలు పెంపకం ప్రగతికి మెట్లని నాటిన మొక్కలను పసిపాపలాగా కాపాడాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటరీలపై ఉందని ఆయన తెలిపారు. రాబోయే 25 సంవత్సరాలలో హరిత దేశంగా చూడాలని ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సెక్రటరీ అశోక్ పాల్గొని నాటిన ప్రతి మొక్కకు నీరు పోసి కాపాడు తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాసులు, వాలంటీర్లు, ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల సిబ్బంది మరియు పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న జోగినాయుడు



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్: సినీనటుడు, ఏపీ కల్చర్ కమిషన్ క్రియేటివ్ హెడ్ జోగి నాయుడు దంపతులుసోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకు న్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

# సీఎం జగన్ పాలనలోనే ఉర్దూకు మహర్దశ...

- టీడీపీ పాలనలో ఉర్దూ కార్యక్రమాల పేరిట దోపిడీ
- రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్



మదనపల్లి, ఆగస్టు 14, మనం న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే ఉర్దూ భాషకు మహర్దశ కలిగిందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ సేవలు , ఉర్దూ భాషాభివృద్ధి విషయంలో ఎల్లో మీడియా , మైనారిటీ సంఘాల ముసుగులో కొందరు బ్లాక్ మెయిలర్లు సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని తీవ్రంగా ఖండించారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో ఉర్దూ అకాడమీని అప్పటి అధికారులు భ్రష్టు పట్టించారని, కార్యక్రమాల పేరిట నిధులు స్వాహా, దుర్వినియోగం చేసి జైళ్లపాలయ్యారని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో ఉర్దూ అకాడమీలో చోటు చేసుకున్న అవినీతిపై ఇప్పటికీ సిఐడి విచారణ జరుగుతోందని , ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ' ఉర్దూ శిఖావో ' వేసవి శిక్షణా కార్యక్రమం పేరిట పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం చేశారన్నారు. ఇంకా పలు కార్యక్రమాల పేరిట టీడీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల ఉర్దూ అకాడమీ నిధులను దోపిడీ చేయడంతో, అప్పటి ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్ సాహెబ్ స్వయంగా సీఎం, నుంచి ఉన్నతాధికారులకు, సిఐడికి ఫిర్యాదు చేయడం గమనార్హమన్నారు. టీడీపీ పాలనలో ఉర్దూ అకాడమీకి పట్టిన అవినీతి చెదలను తొలగించి, ప్రక్షాళన చేసేందుకే ప్రస్తుత అధికార యంత్రాంగానికి సరిపోతోందని, అయినప్పటికీ ఎంతో ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థతో ఎంఓయు చేసుకొని నిర్మాణాత్మకమైన రీతిలో కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి తంతుతోపాటు రెండేళ్ల పాటు కరోనా దృష్ట్యా శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు ఆటంకం ఏర్పడిందని, ప్రస్తుతం ఈ పరిస్థితులను కొంతమేరకు చక్కదిద్ది ఎంతో ప్రతిష్టాత్మకంగా మూడు నెలల కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. గతంలో నామమాత్రంగా కంప్యూటర్ శిక్షణ ఉండేదని, శిక్షణ పొందని వారికి కూడా సర్టిఫికెట్లు ఇచ్చారని, ప్రస్తుతం నిర్మాణాత్మకమైన పద్ధతిలో కంప్యూటర్ శిక్షణ నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు, ఒక విడతలో 30 మందికి చొప్పున, ఏడాదికి నాలుగు విడతల్లో 120 మందికి శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో పరీక్షలు నిర్వహించి అర్హత సాధించిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు, ఈ సర్టిఫికెట్లు ఉపాధి అవకాశాలను పొందేందుకు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కార్యక్రమంలో మైనారిటీలకే కాకుండా ఇతరులకు కూడా అవకాశంకల్పించడం సబబు కాదని కొందరు విమర్శించడం సహేతుకం కాదని, ఉర్దూ భాషతో సంబంధం లేని వారికి కూడా ఉర్దూను నేర్పించడంతో భాష అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. టీడీపీ పాలనలో ఆరు నెలల శిక్షణతో ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న 36 ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, గ్రంథాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయని , ఏ ఒక్క సెంటర్ కూడా మూతపడిన దాఖలాలు లేవన్నారు. కేంద్రాల అద్దెల విషయంలో రెండేళ్లకు పైగా బకాయిలు ఉన్నాయని ఆరోపించడం అవాస్తవమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందునే ముస్లిం యువతకు కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాల పేరిట గాలం వేస్తున్నారని కొందరు విమర్శించడం అర్థరహితమన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, ఈ నేపథ్యంలోనే ఉర్దూను ద్వితీయ అధికార భాషగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నాడు – నేడు పథకంలో ఉర్దూ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఉర్దూ అకాడమీ చైర్మన్, వైస్ చైర్మన్ మినహా పాలకవర్గాన్ని నియమించలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డి పూర్తిస్థాయిలో పాలకవర్గాన్ని నియమించి ఉర్దూ అకాడమీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉర్దూ భాష , ముస్లిం మైనారిటీల పట్ల నిర్లక్ష్యం జరిగింది తెలుగుదేశం పాలనలోనే అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ముస్లిం మైనార్టీల సామాజిక అభివృద్ధికి, ఉర్దూ భాష, సాహిత్య అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వివరించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనపై బూటకపు ముస్లిం సంఘాల నాయకులు, ఎల్లో మీడియా బురద జల్లడం ఆకాశాన్ని ఉమ్మిన చందంగా ఉందన్నారు. ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణతో పాటు మరిన్ని సేవలను విస్తృతం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.

## అధికార పార్టీ దొంగ ఓట్లతో అందలమెక్కాలని చూస్తోంది

- అర్హులైన వారికి ఓటు హక్కును దూరం చేస్తోంది
- స్థానిక ఎమ్మెల్యేకి ఒక చిన్న మాట !! మీరు భయపడకండి!! అధికారులని భయపెట్టకండి
- విలువలతో కూడిన రాజకీయం చేయలే గాని,స్వలాభం కోసం వ్యవస్థలను నాశనం చేయకూడదు
- చంద్రగిరి ప్రజల భద్రత - మా బాధ్యత నినాదం
- టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి



తిరుపతి రూరల్ , ఆగస్టు 14, మనం న్యూస్: అధికార పార్టీ .. దొంగ ఓట్లతో అందల మెక్కాలని చూస్తుందని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నేత సుధా రెడ్డి అన్నారు.అర్హులైన వారికి ఓటు హక్కును కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సమస్యను పరిష్కరించమని ప్రధాన ప్రతిపక్ష పార్టీ కోరితే తప్పించుకొని తిరగడమేమిటిని ఆమె నిలదీశారు.దొంగ ఓట్లను తొలగించాలనీ,అర్హులైన వారికి ఓటు హక్కును కల్పించా లనే నినాదంతో సోమవారం పులివర్తి సుధా రెడ్డి తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట,చంద్రగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఓటు హక్కు మన జన్మ హక్కు అని నినాదాలు చేస్తూరాజ్యాంగ విలువలని కాపాడు దాం, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకుందామంటూ ప్లె కార్డులను ప్రదర్శి స్తూ అధికార పార్టీ నిర్లక్ష్యాన్ని నిరసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేయాలే తప్ప స్వప్రయోజనాల కోసం వ్యవస్థలను నాశనం చేయకూడదని హితవు పలికారు. అధికార పార్టీ తప్పుడు విధానాలు భావితరాలను అంధకారంలోకి నెట్టేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.చంద్రగిరి నియోజకవర్గంలో ఇంటింటి ఓటరు పరిశీలన వేగవంతం చేయాలని,ఈసీ ప్రొసీడింగ్స్ ప్రకారం ఆగస్టు 21గడువు లోపు పూర్తి కావాలని డిమాండ్ చేశారు. బిఎల్ఓలను ఉచిత మెడికల్ క్యాంపులకు డైవర్ట్ చేయడంరాజ్యాంగబద్ధమేనా అని ప్రశ్నించారు.ఉచిత వైద్య శిబిరాలకు టిడిపి వ్యతిరేకం కాదని చెప్పిన సుధారెడ్డి2019లో 325 పోలింగ్ బూతులు 2023లో 388కి ఎందుకు చేరినట్లు ఈ విషయం ఎన్నికల అధికారులకు తెలియకుండా జరిగిందా అని అనుమానం వ్యక్తం చేశారు.200 ఓట్లుతో 10 పోలింగ్ బూతులను,1100 బూతులున్న ప్రాంతంలో 30 పోలింగ్ బూత్లు ఎందుకు ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. జీరో డోర్ నెంబర్లో ఓటర్ల లేకపోయినా, ఉన్నట్లు సృష్టించి దొంగ ఓట్ల ద్వారా లబ్ధి పొందాలనుకోవడం అధికార పార్టీ స్వార్థ రాజకీయాలకు నిదర్శనం అని విమర్శించారు.చంద్రగిరి నియోజ కవర్గంలో ఏం జరుగుతుందో అర్థం కాక సామాన్య ప్రజలు సతమత మవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలు వస్తుంటా యి,పోతుంటాయి అయితే అధికారులు తాము చేయవలసిన పనులను చిత్తశుద్ధితో చేయాలని,అధికార పార్టీకి తొత్తులుగా మారి తమ విలువల ను దిగజార్చుకోవద్దని ఆమె సూచించారు.కొందరు అధికారులు ఎమ్మెల్యే ఒత్తిడితో, బీఎల్ఓల ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు.ఇలాంటి విష సంస్కృతి చంద్రగిరి నియోజకవర్గం తప్ప రాష్ట్రంలోని మరే నియోజకవర్గంలో జరగలేదని దీనికి కారణం ఎవరు అని ప్రశ్నించారు.అధికారుల పైనా తమ పార్టీకి కోపం లేదు.వాళ్ల నిమిత్త మాత్రులు మాత్రమే అని తెలుసు..అయితే కొందరు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు ఇది తప్పు అని అధికారులకు తెలియదా అన్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని కోరారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో కొందరు అధికారుల పై బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డారు.ఇప్పుడు అదే అధికారులపై జులుం ప్రదర్శిస్తున్నారు.రాజకీయ ప్రయోజనాలతో పాటు తమ సొంత పనులను చెక్క పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.బలహీన వర్గాలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇబ్బంది లేకుండా చెయ్యాలని కాబట్టి కొన్ని బూతులు మార్చామని అంటున్నారు.మరీ అలాగే అన్ని బూతులను ఎందుకు మార్చలేదు.ఇందులో మతలబు ఏమి అని సందేహాన్ని వెలబుచ్చారు.కొన్ని చోట్ల బూతులు అందరికీ దగ్గరగా ఉండాలని మార్చామని అంటున్నారు.అయితే అన్నీ ఆ విధంగా ఎందుకు చెయ్యలేదని ఇందులోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిడితో విఆర్ఓ,బిఎల్ఓలతో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ప్రతిరోజు తెలుగుదేశం పార్టీ నాయకులను అధికారుల ద్వారా బెదిరిస్తున్నారు.మీరు మాకు ఇచ్చిన మంచి చెడులను ఖచ్చితంగా తిరిగి ఇచ్చేస్తామన్నారు.తమ కుటుంబం పైనా,తెలుగుదేశం కుటుంబ సభ్యులపైనా ఎన్ని కేసులు పెట్టినా తాము భయపడే ప్రసక్తే లేదన్నారు.టిడిపి కుటుంబ సభ్యులందరికీ తాము అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. తమ లక్ష్యం ఒకటే..చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే...అంతే కాకుండా చంద్రగిరి నియోజకవర్గం లో నెలకొన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించి,నిరుద్యోగ యువతీ, యువకులకు అండగా నిలుస్తాం. కొండగుట్టలను చూపించి మోసం చేయం,చెరువుల్ని కబ్జాలు చేయం,ఇతరుల ఆస్తులపై ఆశపడం.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని ఆమె ఉద్ఘాటించారు.ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి,బిరుదాల భాస్కర్ రెడ్డి, పెరుగు భాస్కర్ రెడ్డి, సుబ్రమణ్యం నాయుడు,మురళి,తిరుమల రెడ్డి, బాలచం ద్రా రెడ్డి, మునిశేఖర్, చంద్రశేఖర్,కత్తి సుధాకర్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకి అవసరమైన రోడ్లు, కాలువలపై దృష్టి సారిస్తున్నాం

- కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 14, మనం న్యూస్: తిరుపతి నగరంలో ప్రజలకి అవసరమైన రోడ్లు, కాలువలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత అర్జీలను స్వీకరించిగా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొనగా, సంబంధిత అధికారులకు ఆయా సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ప్రజలకి అవసరమైన చోట్ల నూతన రోడ్లను వేయించడం, పాడైపోయిన రోడ్ల స్థానంలో తిరిగి కొత్తగా నిర్మించడం చేస్తున్నామని, అదేవిధంగా కాలువలు నిర్మించడం, కాలువల్లో పూడిక తీయించడం, పాడైన కాలువలను సరి చేయించడం చేస్తున్నామని, పెద్ద పనులు చేపట్టేటప్పుడు అత్యవసరమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ప్రారంభించనున్న దండి మార్చ్ ఆవిష్కరణ గురించి కమిషనర్ వివరిస్తూ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మాగాంధీ చేపట్టిన ఉప్పు సత్య గ్రాహం దండి మార్చ్ ను ప్రతిబింబించేలా ముత్యాలరెడ్డి పల్లె కూడలిలో టిటిడి చైర్మెన్, మేయర్, కలెక్టర్, ఎస్పి చేతుల మీదుగా విగ్రహాల ఆవిష్కరణ జరుగుతుందని, అదేవిధంగా స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా మంగళవారం ఆర్టీసి బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన సామావాయి మార్గం ఎంట్రెన్స్ లో వంద అడుగుల జాతీయ జెండాను నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని కమిషనర్ హరిత వివరించారు. సోమవారం వచ్చిన ముఖ్యమైన పిర్యాధుల్లో స్టాండింగ్ కమిటి సభ్యులు, 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.కె.బాబు ఫోన్ ద్వారా మాట్లాడుతూ పి.ఎల్.ఆర్ కన్వెన్షన్ హాల్ దగ్గర యుడిఎస్ పైప్ లైన్ వర్క్ జరుగుతున్నదని, దీని వలన డ్రైనేజ్ నీరు ఇండ్లలోకి వస్తున్నదని, దీనికి ప్రత్యామ్నాయంగా మోటర్లు ఏర్పాటు చేసి నీటిని పంపింగ్ చేయించాలని, అదేవిధంగా ఈస్ట్ పోలీస్ స్టేషన్ ప్రక్కనున్న మునిసిపల్ గెస్ట్ హౌస్ ను లీజుకు ఇచ్చి వున్నారని, దీనిపై కోర్టులో నడుస్తున్న దావా ప్రస్థుత పరిస్థితిని తెలియజేయాలని, అలాగే దానిని నగరపాలక సంస్థ స్వాదీనం చేసుకోవాలని కోరడంతో, పరిశీలించి తగు చర్యలు చేపడుతామన్నారు. జీవకోన వద్ద నూతనంగ నిర్మించిన వాటర్ ట్యాంక్ వద్దనున్న కమ్యూనిటీ హాల్ దగ్గర రాత్రికి రాత్రే షెడ్డులు నిర్మిస్తున్నారని, గరుడాద్రి నగర్లో స్థంబాలు నిర్మించి లైట్లు బిగించలేదని, సప్తగిరి నగర్లో దోమల బెడద ఎక్కువగా వున్నదని చెబుతూ ఫాగింగ్ చేయించాలని, రవీంద్ర నగర్లో రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని, అక్కారంపల్లెలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులపై తగు చర్యలు చేపడుతామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, సిటీ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు, బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు, ఆర్.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ పరిపాలనా భవనంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

తిరుపతి(టీటీడీ), ఆగస్ట్ 14, మనం న్యూస్: ఆగస్టు 15న నిర్వహించే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు టీటీడీ సిద్ధమయింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ప్రాంగణంలో గల పరేడ్ మైదానంలో వేదికను అందంగా ముస్తాబు చేశారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. జెండా వందనం అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలోఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు. ఆ తరువాత విధుల్లో ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఐదు గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రాలు అందజేస్తారు. చివరగా టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులు, ఉద్యోగుల పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారు.

## పెద్దూరు వార్డు మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం



రామకుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్ : రామకుప్పం మండలం 89 పెద్దూరు గ్రామపంచాయితీ 6 వ వార్డు మెంబర్ గా సి. గోవిందప్ప ఏకగ్రీవం కావడంతో సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి. వెంకటరమేష్ ఎం. పి. డి. ఓ గెలుపు పత్రాన్ని గోవిందప్పకి అందజేశారు. వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సి. గోవిందప్ప వై. సి. పి పార్టీకి చెందినవారు ఈ వార్డుకి టి. డి. పి పార్టీ అభర్థులుగా ఇద్దరు నామినేషన్లు వేయగా ఇద్దరు నామినేషన్లు తిరస్కరణకు గురికావడంతో వై. సి. పి అభర్టి ఏకగ్రీవం అయిందని వై. సి. పి నాయకులు తెలియజేశారు వై. సి. పి అభ్యర్థి గోవిందప్ప ఏకగ్రీవం కావడంతో మండల వై. సి. పి అధ్యక్షుడు బాబురెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం కొకన్వీనర్ చంద్రారెడ్డి ఏ. ఎం. సి మాజీ ఛైర్మెన్ లలితామురుగేష్ సర్పంచ్ మల్లికా గోవిందప్ప బాబూరెడ్డి వార్డు సభ్యులు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు

## ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టుల జిల్లా నూతన కమిటీ ఎంపిక



తిరుపతి,ఆగస్టు 14,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ తిరుపతి జిల్లా నూతన కమిటీని ఈనెల 11వ తేదీ శుక్రవారం ఎంపిక చేసామని పరిశీలకులుగా ఏపీయుడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, నరేంద్రలు హాజరయ్యారని ఏపీపీజేఏ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులుగా ఎంపికైన గిరిబాబు తెలియజేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు నూతన కమిటీకి ఆఫీసుకు సంబంధించిన అకౌంట్ బుక్కులను అందజేసారు. ఏపీయూడబ్ల్యూజే అనుబంధ సంస్థగా తమ ఏపీపీజే నడుస్తున్నదని తమ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంక్షేమానికి తోడ్పడుతామని ఏపీపీజేఏ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, ట్రెజర్ అయినకే.రాధాకృష్ణ, ఆర్ లావణ్య కుమార్,ఎం.శివయ్యలు తెలియజేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఏపీపీజేఏ ఉపాధ్యక్షులు కే .రాధాకృష్ణ, జాయింట్ సెక్రెటరీలు కె.భాస్కర్, బి.శ్రీనివాస ప్రసాద్ లతోపాటు ఈసీ మెంబర్లు సి.కుమార్,ప్రసాద్,సాయికుమార్,శ్రీనివాసులు,ప్రవీణ్ కుమార్,హరి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ప్రాణరక్షణే ధ్యేయంగా పలు నిర్ణయాలు

- దివ్యదర్శనం టోకెన్ల భక్తులు రోడ్డుమార్గంలోనూ వెళ్లొచ్చు
- టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి





తిరుపతి(టీటీడీ),ఆగస్ట్ 14, మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి అపాయం కలగకుండా వారి ప్రాణరక్షణే ధ్యేయంగా పలు నిర్ణయాలు తీసుకున్నామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. కాలినడక మార్గాలు, ఘాట్లలో యాత్రికుల భద్రత దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం సాయంత్రం తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో టీటీడీ ఈవో, ఎస్పీ, అటవీ శాఖ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాల్లో ఉద యం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే 12 ఏళ్లలోపు చిన్నపిల్లలను వారి తల్లిదండ్రులతో సహా అనుమ తిస్తామన్నారు. పెద్దవారిని రాత్రి 10 గంటల వరకు అనుమతిస్తామని చెప్పారు. నడకదారి భక్తులకు సహాయకారిగా ఉండేలా ప్రతి ఒక్కరికీ ఊతకర్ర ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఘాట్ రోడ్లలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలను అనుమతిస్తామని తెలిపారు. భక్తుల రక్షణకు గాను అటవీ శాఖ ఆధ్వర్యంలో నిపుణులైన అటవీ సిబ్బందిని నియమించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులను గుంపులుగా పంపుతామని, వీరికి సెక్యూరిటీ గార్డులు భద్రతగా ఉంటారని చెప్పారు. సాధు జంతువులకు ఆహారపదార్థాలు అందించడాన్ని, అలాచేసే వారిపైనా, ఆహార పదార్థాలు విక్రయించే వారిపైనా చర్యలు తీసుకుంటామని వివరించారు. నడకదారుల్లో ఉన్న హోటళ్ల నుండి వ్యర్థాలు వదిలివేయకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నడకదారుల్లో 500 కెమెరా ట్రాప్ లు ఏర్పా టు చేశామని, అవసరమైతే డ్రోన్లను కూడా వినియోగిస్తామని తెలిపారు. వైల్ లైఫ్ అవుట్ పోస్టులు 24/7 ఏర్పాటు చేసి అనిమల్ ట్రాకర్స్, డాక్టర్లను అందుబాటులో ఉంచుతామన్నారు. రోడ్డుకిరువైపులా 30 అడుగుల దూరం కనిపించేలా ఫోకస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుకు అటవీ శాఖ కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తారని, అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రూరమృగాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు అలిపిరి, గాలిగోపురం, ఏడో మైలు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీవారి మెట్టు వద్ద రోజుకు 15 వేల దివ్యదర్శనం టోకెన్లు జారీ చేస్తున్నామని, మధ్యలో వీటిని స్కానింగ్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. దివ్య దర్శనం టోకెన్లు పొందిన భక్తులు రోడ్డు మార్గంలో కూడా తిరుమలకు వెళ్లవచ్చని చెప్పారు.ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శ్రీమతి శాంతిప్రియ పాండే, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి,వీరబ్రహ్మం, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, తిరుపతి సిసిఎఫ్ పి.నాగేశ్వరరావు, ఎస్వీ జూపార్క్ క్యూరేటర్ సి.సెల్వం,తిరుపతి డిఎఫ్ఓ జి.సతీష్, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 21వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

- తహశీల్దార్ శిరీష



చంద్రగిరి, ఆగస్టు 14, మనం న్యూస్ : 21వ మహా సభల గోడపత్రిక ను మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శిరీష ఆవిష్కరించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఈశ్వరయ్య ఆధ్వర్యంలోచలో విజయవాడఈనెల 21,22 తేదీలలో 21వ మహాసభల గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొంటారని వక్తులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి 3 రోజులు ఎస్ సి ఆర్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఉద్యోగ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకుచలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్జీవోల ప్రధాన కార్యదర్శి స్వర్ణలత, జాయింట్ సెక్రెటరీ ప్రమీల, కోశాధికారి వెంకటలక్ష్మి, సభ్యులు వీరాంజనేయులు, ఆదినారాయణ, వీఆర్వోలు భాస్కర్, మునస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, ఆగస్టు 14, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ . సుజాత, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో వెంకటేశు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ రంగస్వామి, సీ.ఐ రవి శంకర్ రెడ్డి, కాణిపాకం ఎస్.ఐ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కావడిలు చెల్లింపులు



రామకుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పంలో వెలసియున్న శ్రీవళ్ళీదేవసేన శ్రీ సుబ్రమణ్యస్వామి వారికి సోమవారం భక్తులు కావడీలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు భగళనత్తం, మిట్టపల్లి,ఐపగానిపల్లి, కేంపసముద్రం,బంధార్లపల్లి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో రథకావడి వెల్ మురుగన్ కావడి శులంకావడి వివిధరకాలు కావడిలతో రామకుప్పం పురవీధులలోవెల్ మురుగన్ కావడి వాయిద్యాల తోభక్తులకు ప్రదర్శనలు ఇస్తూ శ్రీ వళ్ళీదేవా సేన శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయం వరకు వెళ్ళి భక్తులు స్వామి వారికి కావడీలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## మండల కన్వీనర్ పదవిని యువ నాయుకుడుకి ఇస్తాం

- ఉన్నం.వాసుదేవ నాయుడు



తొట్టంబేడు, ఆగస్టు 14, మనం న్యూస్: మండల వైయస్సార్సీపి కన్వీనర్ పదవికి త్వరలోనే రాజీనామా చేస్తానని ఈ పదవిని యువ నాయకుడికి అందిస్తామని మండల కన్వీనర్ ఉన్నం.వాసుదేవ నాయుడు అన్నారు.పదవి పై ఏనాడు వేమోహం లేదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.తొట్టంబేడు మండల కార్యాలయంలో మండల ఇన్చార్జ్ వాసుదేవ నాయుడు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ గాలి.మురళి నాయుడు పై పలు సవాల్ విశారు. 20 లక్షలు పిల్లమేడు గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులు రాలేదని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని మామ నా కూతురు చదువుకోవాలి నిధులు మంజూరు చేయండి అని అడుక్కున్నాడని తెలిపారు. సింగిల్ విండో లో ఒక అవినీతి ఆఫీసర్ని వేసుకోని ఆ అవినీతి ఆఫీసర్ రామబట్లపల్లి, పిల్లమేడు, చేమూరు, చియ్యవరం పలు పంచాయతీలలో కోట్ల రూపాయలు వర్క్ చేసి అవినీతి దనాన్ని సొమ్ము చేసుకున్నారని అన్నారు. ఈ మండలంలో తెలుగుదేశం పార్టీ నాశనం అవ్వడానికి మీ కుటుంబమే కారణమని అన్నారు. సింగిల్ విండో ఛైర్మన్ మనీ నాయుడు మాట్లాడుతూ పెన్నలపాడు సర్పంచ్ విషయంలో కూడా తప్పుడు ఆరోపణలు చేశారని,వాసుదేవ నాయుడు ఎప్పుడు పార్టీ కట్టుబడి ఉంటాడని అన్నారు. వాసు నాయుడు మాట్లాడుతూ నా వ్యక్తిగతంగా ఏనాడు బొజ్జల బృందమును కలవలేదని నెల్లూరుజిల్లా లో జరిగిన కర్మ క్రియల కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ నన్ను, నా భార్యను పరామర్శించారని వాసుదేవ నాయుడు అన్నారు. ఎంపీపీ ఉన్నం. నిర్మలమ్మ మాట్లాడుతూ పదిమందిలో మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం రాఘవులు, పెన్నలపాడు సర్పంచ్, పూడి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ చెరకు నరసింహనాయుడు సింగిల్ విండో ఛైర్మన్ మని నాయుడు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తిలో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ

- ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం కోసమే ర్యాలీ కోలా ఆనంద్ కుమార్



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్: పట్టణంలో రాష్ట్ర మీడియా ప్రతినిధి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం భారీ ఎత్తున తరలివచ్చిన విద్యార్థిని విద్యార్థుల సమూహంతో బిజెపి నాయకులు, కార్యకర్తలుతో జాతీయ జెండాలతో, భారత్ మాతాకీ జై అని నినాదాలు చేస్తూ వినూత్నమైన రీతిలో దేశభక్తిని ఉట్టిపడేలా నాలుగు మాడ వీధుల్లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా అనేది జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఇంటింటికి తీసుకురావడానికి ప్రజల హృదయాలలో దేశభక్తి ప్రోత్సహించడానికని అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ అన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం గుర్తుగా దానిని ప్రతి ఇంటి పైన జెండాను ఎగురవేయడానికి ప్రచారం చేసి, ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం కోసం అన్నారు.తిరంగా ర్యాలీని పట్టణంలో భారీ ఎత్తున మాతరం-వందేమాతరం అనే నినాదాలతో హోరెత్తించారు ర్యాలీ దేశ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం, దేశ ప్రగతి, దేశ ఐక్యత కోసం భిన్నత్వంలో ఏకత్వం, ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు తిరంగా ర్యాలీ గుర్తు చేస్తుందని రాబోయే తరాలకు బలమైన, సమగ్రమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించాలనే నిబద్ధతను విద్యార్థులకు మార్గదర్శక సూత్రాలుగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమం లో కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమ, రూరల్ మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, తొట్టంబేడు పార్టీ అధ్యక్షులు వేడం కృష్ణయ్య, మండల ఇంచార్జ్ కొండేటి గోపాల్, ఎల్. గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, కటికం చంద్రశేఖర్, ఇమ్మిడిశెట్టి మోహన్, బొక్కసం యుగంధర్, పుణ్యం ఢిల్లీ కుమార్, బొక్కసం కిరణ్ మణి, మోదుగుల నాగరాజు, పేరుబోయిన ధర్మయ్య, పోలి సత్య, పి. రవి అచ్చారి, వాసు, బాలాజీ నాయుడు, రమేష్ యాదవ్, సజ్జ హరీష్, తానికొండ్ల భరత్ కుమార్, కుమార్, సుబ్రమణ్యం రాయల్, వినోద్, రమేష్ నాయుడు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకీగ్రీవంగా గుడుపల్లి వాల్మీకి సాధికార కమిటీ ఎన్నిక



కుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్: గుడుపల్లి మండలం సంబంధించిమండల పరిధిలో నెలకొని ఉన్న రాళ్లగంగమ్మ ఆలయంలో జిల్లా వాల్మీకి కార్యదర్శి బెటప్ప నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాల్మీకి ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ పులా నాగరాజు పాల్గొని సభలో ప్రసంగిస్తూ రాష్ట్రం లో వాల్మీకీలు ఎనకబడి ఉన్నారని వారి చిరకాల కోరిక అయిన ఎస్టీ సాధన నేటికి నెరవేరలేదని ఆవేదన చెందారు ఎస్టీ సాధన తెదేపా తోనే తెచ్చేది చంద్రబాబునాయుడు అంటూ అభిప్రాయ పడ్డారు నాగరాజు ఆధ్వర్యంలో గుడుపల్లి మండల వాల్మీకి సాధికార సమితి గౌరవ అధ్యక్షు డుగా మునిరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం నాయుడు, ను గుడుపల్లి మండలం నుంచి విచ్చేసిన వాల్మీకి కుటుంబస భ్యులు, అదేవి. దంగా రామకుప్పం, శాంతిపురం,కుప్పం మండలంలోని ముఖ్యనాయకులు,అధ్యక్షులు,కార్యదర్శిలు సమక్షంలో వీరిని ఏకీగ్రీవంగా ఎన్నుకొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు,సింగిరి శ్రీనివాసులు,తెదేపా సీనియర్ నాయకులు జైరామప్ప,గోవిందస్వామి,టి ఎం మంజు,దము,సురేష్,వాల్మీకి కులబంధావులు వాల్మీకి యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్ : కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్నెట్ షిప్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ తెలిపారు ఇంటర్నెట్ షిప్ 3 సంవత్సరం బిఏ,బికాం, బీఎస్సీ 5 వ సెమిస్టర్ చదువు తున్న విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ విద్యార్థుల ఉద్దేశించి ను ప్రసంగించారు ఈ ఇంటర్నెట్ షిప్ ఫ్రెస్ మైండ్ హబ్ నుంచి నిష్ణత్తులైన ఫ్యాకల్టీ హైదరాబాదు నుండి పిలిపించి విద్యార్థులకు అవసరమైన పిజితోన్ ,హెచ్ ఆర్ సిల్క్ ,డిజిటల్ ,మార్కెటింగ్, లాంటి కోర్సులను పేద పిల్లలకు తరగతులు నిర్వహించినట్లు తెలియజేశారు పిజిషియన్ ప్రాజెక్ట్ చేయడం ద్వారా వివిధ ఎంఎన్‌సి కంపెనీలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి డిగ్రీ తో పాటు ఉద్యోగ అవకాశాన్ని కూడా పొందే అవకా శం ప్రస్తుతం కల్పిస్తుందిఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి, ఫ్రెస్ మైండ్ ఆబ్ ఫ్యాకాలిటి , ఇంటర్న షిప్ మెంబర్స్, విద్యా ర్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం



శాంతిపురం, ఆగస్టు 14, మనం న్యూస్: సోమవారం మండల పరిధిలోని సొన్నేగానిపల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలలో 76 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో భాగంగా కేంద్ర ప్రభుత్వంఆజాదీకా అమృత్ మహోత్సవ్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా భాగంగా మన దేశ స్ఫూర్తిని చాటుతూ నా దేశం నా భూమి సైనిక స్ఫూర్తిని చాటుతూ వీరులకు వందనం పర్యావరణ స్ఫూర్తిని చాటేందుకు నేలతల్లికి వందనం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాంగణంలో చెట్లను నాటారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, సొన్నేగానిపల్లి గ్రామ సర్పంచ్ పుష్పలత గ్రామపంచాయతీ కార్యదర్శి రవి నాయక్, స్టేట్ డైరెక్టర్ కృష్ణమూర్తి, వైసిపి నేతలు విజయ్ కుమార్,ఉపాధి హామీ ఎపిఓ అనిల్, గ్రామ సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది,వాలంటీర్లు మరియు పలువురు నేతలు పాల్గొన్నారు.

## వేడుకగా గంగమ్మ గ్రామమహోత్సవం



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్: పట్టణంలోని బహదూర్ పేటలో వెలసిన శ్రీ నల్లగంగమ్మ అమ్మవారికి ఆడి మాసం సందర్భంగా ఆదివారంరాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పెద్దలు అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని పట్టు వస్త్రాలతో, సువర్ణ ఆభరణాలతో, పరిమళ భరితమైన పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారు పుర వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అమ్మవారికి అడుగడుగునా కర్పూరనీరాజనం పలికారు. పూలు పండ్లు కొబ్బరి కాయలు సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకునీ అమ్మవారి కృపా కటాక్షాలు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గా టిడిపి పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుదీర్ రెడ్డి తల్లి గారు బృందమ్మ దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కంటా రమేష్,దిలీప్,కృష్ణమూర్తి,ప్రదీప్,అనిల్, గణ,నారాయణ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న జోగినాయుడు



శ్రీకాళహస్తి, ఆగస్టు 14, మనం న్యూస్: సినీనటుడు, ఏపీ కల్చర్ కమిషన్ క్రియేటివ్ హెడ్ జోగి నాయుడు దంపతులుసోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకు న్నా రు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు.

## వినాయక స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్‌కు లక్ష రూపాయలు విరాళం

కాణిపాకం, ఆగస్టు 14, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం - 1,00,000/- రూపాయలు, దాత -ఎస్ఆర్‌కె ఐఎన్ఈఆర్ఏ, శ్రీనివాస్ రాజేష్ , చెన్నై వాస్తవ్యులు, వీరికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్ ఉన్నారు.

## బండి కుమార్‌కు ఘన సన్మానం

- జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్

తిరుపతి, ఆగస్టు 14, మనం న్యూస్ : రాష్ట్రంలోని టూ వీలర్స్ మెకానిక్స్ సమస్యల పరిష్కారం తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ బలోపేతంలో భాగంగా ఆదివారం పుంగనూరు టు వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి కుమార్ పలువురు నేతలను తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆవుల ముని రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు ఆవుల మునిరెడ్డి తో పాటు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణరావు సెక్రటరీ జలంధర్ జాయింట్ సెక్రెటరీ తేజో రెడ్డిలు పుంగనూరు టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండి కుమార్ తో పాటు ఉపాధ్యక్షులు అస్మతుల్లా సెక్రెటరీ ఖాదర్ వల్లి (చోటు) జాయింట్ సెక్రెటరీ ఎం సుధాకర్ ట్రెజరర్ అబ్దుల్లా రాహుప్ లను వారు శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఆవుల మునిరెడ్డి బండి కుమార్ లక్ష్మణరావు జలంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని టువీలర్స్ మెకానిక్స్ ను అసంకటి ప్ర కార్మికులుగా గుర్తించి ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు సభ్యులు టూ వీలర్స్ మెకానిక్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్



తిరుమల, ఆగస్టు 14, మనం న్యూస్: తిరుమల శ్రీవారిని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ శ్రీ భూమన కరుణాకరరెడ్డి, ఈవో శ్రీ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ కు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. తరువాత చైర్మన్ ఆయనకు తీర్థప్రసాదాలు, శ్రీవారి ఫోటో, నమామి గోవిందం కిట్, అగర్బత్తీలు, డ్రై ఫ్లవర్ టెక్నాలజీతో తయారు చేసిన స్వామివారి ఫోటోను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఏపీ హైకోర్టు సీజే ఇద్దరూ కలిసి శ్రీ బేడీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో పూజలు చేశారు.

**తిరుచానూరు...**

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. వీరికి టీటీడీ ఈవో శ్రీ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఎపి హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అమ్మవారి దర్శనం తరువాత టీటీడీ ఈఓ, ఆలయ అధికారులు ఆశీర్వాద మండపంలో వీరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బంకులోకి దూసుకెళ్లిన బొలెరో

- ఇద్దరికీ తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, ఆగస్టు 14, మనం న్యూస్: : బంకులోకి బొలెరో వాహనం దూసుకెల్లడంతో ఇతర వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన సోమవారం సాయంత్రం మదనపల్లి – నిమ్మనపల్లి బైపాసు రోడ్డులో జరిగింది. బసినికొండకు చెందిన రాంప్రసాద్ (40), సుబ్రహ్మణ్యం (54), అక్కడే వున్న బంకులో చిల్లర అంగడి నిర్వహిస్తూ ఉండగా బొలెరో వాహనం వేగంగా వచ్చి బంకులోనికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బంకులో ఉన్న సుబ్రహ్మణ్యం, రాంప్రసాద్‌లు తీవ్రంగా గాయపడడంతో 108 సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు వారికి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బైకును ఢీకొన్న విజయవాణి స్కూల్ వ్యాను

- ఒకరి దుర్మరణం.. మరొకరి పరిస్థితి విషమం





మదనపల్లి క్రైమ్, ఆగస్టు 14, మనం న్యూస్: బైకును విజయవాణి స్కూల్ వ్యాను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడి కోమాలోకి చేరుకున్నాడు. నిమ్మనపల్లిలో సోమవారం చోటు చేసుకున్న ఘటనపై మృతిని కుటుంబీకులు నిమ్మనపల్లి ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు మండలం గర్నిమిట్టకు చెందిన శ్రీనివాసులు కుమారుడు శ్రీరాములు (22), ఇతని బావమరిది కలికిరి మండలం శెట్టివారిపల్లెకు చెందిన విశ్వనాథ్ కుమారుడు మల్లేష్ (25)లు అల్లనేరేడు పండ్ల వ్యాపారం చేస్తారు. వీరిద్దరు ద్విచక్రవాహనంపై నిమ్మనపల్లె మండలంలోని దివిటివారిపల్లెలో ఉన్న శ్రీరాములు అత్తగారి ఇంటికి వస్తుండగా మండలంలోని మదనపల్లి రోడ్డు కోళ్లపారం సమీపంలో ఎదురుగా వస్తున్న మదనపల్లికి చెందిన విజయవాణి ప్రయివేట్ పాఠశాల వ్యాను, ద్విచక్రవాహనంను ఢీకొట్టడంతో వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని నిమ్మనపల్లె 108 సిబ్బంది సద్దాం, అమర, జస్వంత్, వాణి వెంటనే మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీరాములు మృతి చెందాడు. అలాగే పరిస్థితి విషమంగా ఉన్న మల్లేష్ ను మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి రెఫర్ చేశారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న నిమ్మనపల్లె ఎస్ఐ రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదం జరిగిన సమయంలో పాఠశాల బస్సులో తక్కువ మంది విద్యార్థులు ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. యువకులు విపరీతమైన వేగంతో వచ్చి ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీరాములు, తీవ్రంగా గాయపడిన మల్లేష్ కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రి వద్దకు చేరుకుని కన్నీటి పర్యంత మయ్యారు.

# సీపీఐ చేపట్టే బస్సు యాత్రను విజయవంతం చేయండి

- చేతి వృత్తుల దారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు
- శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్

ధర్మవరం, ఆగస్టు 14, మనం న్యూస్: ఈనెల 17వ తేదీన విశాఖ నగరంలో విశాఖపట్నం ప్రైవేటీకరణ చేసిన సందర్భంగా ప్రభుత్వము యొక్క ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచేందుకు సెప్టెంబర్ 5వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ బస్సు యాత్రలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని చేతి వత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, చేతివత్తిదారుల సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాటమయ్య, నియోజకవర్గ కార్యదర్శి మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణలో దాదాపు 900 రోజులు పోరాటం చేయడం జరిగిందని, అందరికీ న్యాయం జరిగేంత వరకు పోరాటాలు ఆపమని తెలిపారు. ఈ బస్సు యాత్ర సెప్టెంబర్ 5వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరంలో ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. ఎస్కే యూనివర్సిటీలో ఇష్టాగోష్టి నిర్వహించిన నిర్వహించడం కూడా జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని బత్తలపల్లి ద్వారా ధర్మవరంకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ధర్మవరంలో చేనేత కార్మికులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటారని తెలిపారు.

అనంతరం ముదిగుబ్బ ద్వారా కదిరికి చేరుకొని అక్కడ సాయంత్రం నాలుగు గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా ద్వారా చుక్క నీరు కూడా రాలేదని, సోలార్ రైతుల బకాయిలు ఇంతవరకు చెల్లించ లేదని, అభివద్ధిని పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని, రైతుల నష్టపరిహారం ఇంతవరకు విడుదల చేయలేదని, లేపాక్షి నాలెడ్జ్ 20వేల కోట్ల కుంభకోణానికి తెరదీశారని తెలిపారు. రామగిరి పేరు డ్యాం ద్వారా నీటిని రైతులకు అందించలేదని కియా ఫ్యాక్టరీలో స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వకుండా, తమిళనాడు, కేరళ వారికి ఎందుకు ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. నేడు రైతులతో పాటు చేనేత కార్మికులు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారిని ఆదుకొనుటలో పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. విద్య, వైద్య విషయంలో సరైన అభివద్ధి జరగలేదని, నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించకపోవడం దారుణమని అన్నారు. ఈ ప్రభుత్వాలను గద్ద దించేంతవరకు సిపిఐ పోరాటం చేస్తుందని, అందుకే బస్సు యాత్ర ద్వారా ప్రజానీకాన్ని చైతన్య పరచడం జరుగుతుందని



తెలిపారు. అన్ని వర్గాల వారి సమస్యలపై పరిష్కారం కోసమే పోరాటం చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా సెప్టెంబర్ 8వ తేదీన 30 వేల మందితో భారీ సభను ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గంలోని ప్రజలు సిపిఐ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు వందల సంఖ్యలో పాల్గొని ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా చేనేత సంఘం తాలూకా కార్యదర్శి వెంకటనారాయణ, అధ్యక్షులు వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి రవికుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటమయ్య, చెన్నె కొత్తపల్లి మండల కార్యదర్శి మహదేవ్, జిల్లా ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు పోతులయ్య, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్, ముదిగుబ్బ మండల కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కమిషన్లపై ఉన్న ధ్యాస హెచ్చెల్సీపై లేదేందుకు?

- సెల్ఫీ ఛాలెంజీలో 'కాపు'పై కాలవ ఫైర్

రాయదుర్గం, ఆగస్టు 14, మనం న్యూస్: అనంతపురం జిల్లా జీవనాడి తుంగభద్ర ఎగువకాలువకు నాలుగేళ్ల వైసీపీ పాలనలో కనీస రిపేర్లు కూడా జరగలేదని మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా హెచ్చెల్సీ దుస్థితిపై సోమవారం ఆయన 18వ వీడియోను విడుదల చేశారు. కాలువ ఆధునికీకరణ పనులను అర్ధాంతరంగా ఆపేసిన జగన్ ప్రభుత్వం తక్షణ మరమ్మతులను సైతం విస్మరించిందన్నారు. హెచ్చెల్సీ ప్రధాన కాలువ రాష్ట్ర సరిహద్దులో రాయదుర్గం నియోజకవర్గం గుండా ప్రవహిస్తున్నా స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఏనాడు దాని గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 32.5 టి.ఎం.సిల నికర జలాల కేటాయింపు ఉన్నా, తుంగభద్ర ఎగువ కాలువ పరిస్థితి నానాటికి తీసికట్టుగా తయారవుతోందన్నారు. హెచ్చెల్సీని జగన్మోహన్ రెడ్డి పూర్తిగా గాలికొదిలేశాడని ఆయన మండిపడ్డారు. ప్రతి సంవత్సరం ప్రధాన కాలువ కోతకు గురవుతున్నా, గండ్లు పడుతున్నా గట్ల పటిష్టతకు ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. 2006లో నిధులు మంజూరై నిలిచిపోయిన పనుల్లో కొన్నింటిని తాను మంత్రిగా ఉన్నప్పుడు పూర్తిచేశామన్నారు. రేట్లు గిట్టుబాటు కాకనే పనులు వదిలేశామని కాంట్రాక్టర్లు చెప్పినప్పటికీ అప్పట్లో డిస్ట్రిబ్యూటరీల పనులను చేయించామని కాలవ గుర్తు చేశారు. మిగతా వాటికి తాజాగా అంచనాలను సిద్ధం చేయించామని, జగన్ సీఎం. అయిన తరువాత వాటిని ఆటకెక్కించారన్నారు. అయిదేళ్ల పాటు ఆధునికీకరణ పనులను చేపట్టవద్దని ఉత్తర్వులిచ్చిన జిల్లా ద్రోహి జగన్



రెడ్డి అని తీవ్రంగా దుయ్యబట్టారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నాలుగేళ్లలో ఏనాడూ హెచ్చెల్సీ దుస్థితిని పరిశీలించి ఎరుగడన్నారు. అత్యవసర సమయాల్లో నీళ్లు పెట్టుకోవడానికి కాలువపై పైపులు వేసుకునే రైతుల నుండి రూ.10 వేల వరకు డబ్బులు వసూళ్లు చేసిన ఘనుడు "కాపు" అన్నారు. హెచ్చెల్సీ చరిత్రలో ఏ ఎమ్మెల్యే కూడా రైతుల నుండి డబ్బులు వసూలు చేయలేదన్నారు. రైతు సొమ్మును ఆశించే, ఏ నాయకుడూ బాగుపడినట్లు చరిత్రలో లేదన్నారు. డబ్బులు ఇవ్వని రైతుల పైపులను దౌర్జన్యాంగా పగులగొట్టించిన హీనుడు స్థానిక ఎమ్మెల్యే అన్నారు. హెచ్చెల్సీ ఆధునీకరణ పనుల కోసం రూ.600 కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదనలను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అసమర్థత వల్లే హెచ్చెల్సీకి ఈ దుస్థితి పట్టిందన్నారు. తక్షణమే టెండర్లు పిలిచి హెచ్చెల్సీ ఆధునీకరణ పనులను చేపట్టాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## నా మట్టి నాదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, ఆగస్టు 14, మనం న్యూస్ : కదిరి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో ప్రభుత్వం చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా కదిరి శాసనసభ్యులు డాక్టర్ పీవీ సిద్ధారెడ్డి సోమవారం మున్సిపల్ ఆవరణంలో జాతీయ జెండాను ఎగురవేసి పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రజా ప్రతినిధులతో కలిసి సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమం ఆగస్టు 9వ తేదీ నుండి 20 తేదీ వరకు నిర్వహించు కార్యక్రమంలో భాగంగా నేడు జెండా వందనం గావించారు. ఈ సందర్భంగా నేలతల్లికి నమస్కరించుకుంటూ, ఎంతోమంది వీరులకు వందనాలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మండలాలలో పట్టణాలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, స్వరాజ్యం కోసం పోరాడి, ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకొని వారి జ్ఞాపకాలకు చిహ్నంగా మొక్కలు నాటడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్మన్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం వ్యాపారస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

- పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు గిర్రాజు రవి

ధర్మవరం, ఆగస్టు 14, మనం న్యూస్: ధర్మవరం పట్టు వ్యాపారస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని సెమినారాయణా స్వామి గుడిలో వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గిర్రాజు రవి మాటాడుతూ ఇప్పటికే విజయవాడలోని ఆలయ సిల్క్స్ అధినేత అవినాష్ గుప్తా ధర్మారం వ్యాపారస్తులకు వేలకోట్ల రూపాయల బకాయి ఉన్నారని తెలిపారు. గత కొన్ని రోజులుగా విజయవాడకు వెళ్లి అసోసియేషన్ తరపున పోరాటం చేసి, ఐదు కోట్ల రూపాయలను రికవరీ చేయడం జరిగిందని, ఇందులో కొంతమందికి 10 శాతం వడ్డీతో కూడా బకాయిలను ఇప్పివ్వడం జరిగిందని తెలిపారు. ధర్మవరంలో 18 మంది వ్యాపారస్తులు పట్టణంలోని పోలీస్ స్టేషన్లో కేసులను నమోదు చేయడం జరిగిందని, ఈ కేసుల ద్వారా ఉన్నతాధి పోలీస్ అధికారులకు తెలిపి,నిరంతరం ఫాలోఅప్ చేసి, పురోగతిని సాధిస్తామని తెలిపారు. అంతేకాకుండా హైదరాబాదులో కూడా ధర్మవరం వ్యాపారస్తులకు దాదాపు 100 కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటి విషయముపై ప్రత్యేక దష్టిని సారించి, వాటిని కూడా వసూలు చేస్తామని తెలిపారు. ధర్మవరం వ్యాపారస్తులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ధర్మవరం పట్టుచీరలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నదని తెలిపారు.



నూతన కమిటీ ఏర్పాటు : ఈ సమావేశంలో భాగంగా పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా కలవల రాంకుమార్, పోలా వెంకటనారాయణ, ఉపాధ్యక్షులుగా తవిసిల నాగభూషణ రెడ్డి,, పోలా ప్రభాకర్, నీలూరి శ్రీనివాసులు, రంగం ఆది, కార్యదర్శిగా దత్త శివ, కోశాధికారిగా కలవల మురళీధర్, సహ కోశాధికారిగా హేమంత్ కుమార్‌లతోపాటు పదిమంది డైరెక్టర్లను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నూతన కమిటీ ద్వారా అందరికీ న్యాయం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీతో పాటు పట్టణంలోని వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న పూతలపట్టు విద్యార్థి

పూతలపట్టు, ఆగస్టు 14, మనం న్యూస్: పూతలపట్టు గ్రామం దళిత వాడ కు చెందిన లేట్ గోవిందస్వామి లేట్ ఎలిజబెత్ కుమారుడు ప్రేమ కుమార్ గోవిందస్వామి హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం లో పిహెచ్‌డి ( ఎలక్ట్రానిక్స్) విభాగం లో పరిశోధనలు చేస్తున్నారు. ఇటీవల జూన్ 26 నుంచి 28 వరకు జరిగిన జుజుజు నార్త్ ఈస్ట్ వర్క్ షాప్ ఆన్ సర్క్యూట్ అండ్ సిస్టమ్స్ ( న్యూ కాస్) అనే అంతర్జాతీయ సదస్సులో ఆయన తన పరిశోధక పత్రాన్ని సమర్పించారు. అంతేకాకుండా ఈ పరిశోధనకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్, సర్క్యూట్ అండ్ సిస్టమ్స్ సొసైటీ కి చెందిన 1500 యూ. స్ డాలర్స్ ట్రావెల్ గ్రాంట్ అవార్డ్ పొందు కున్నారు. ఈ సందర్భంగా హైదరా బాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం యాజమాన్యం, తన పరిశోధక బృందం, కుటుంబసభ్యులు మరియు బంధు మిత్రులు ప్రేమ కుమార్ గోవిందస్వామి ని మనస్ఫూర్తిగా అభినందించారు. మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## ఘనంగా ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి జన్మదిన వేడుకలు



కదిరి, ఆగస్టు 14, మనం న్యూస్: కష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ టి.కల్పలత రెడ్డి జన్మదిన సంధ్బంగా తలుపుల ఉపసర్పంచ్ డీకే బాబు ఆఫీస్‌లో సోమవారం కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కల్పలత రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీకే బాబు మాట్లాడుతూ మా అక్క కల్పలత రెడ్డి ఇలాటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, మాజీ సర్పంచ్ ఫాయాజ్ అహ్మద్, రమేష్, ప్రభు, హరి, గంగరాజు, శ్రీనివాసులు, కుమార్, వెంకట్, రాంబాబు, అమీన్, మౌల, భాష, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, డీకే బాబు, అభిమానులు పాల్గొన్నారు.

## విభూతిపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభించిన వైఎస్ఆర్సీపీ నాయకులు



లేపాక్షి, ఆగస్టు 14, మనం న్యూస్: లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామ పంచాయతీలో "గడప గడపకు మన జగన్ "అన్న కార్యక్రమంలో భాగంగా హిందూపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త శ్రీమతి దీపిక వేణు స్ఫూర్తితో మండల ఎంపీపీ వెంకటరత్నమ్మ ఆశీర్వాదంతో మండల కన్వీనర్ నారాయణ స్వామి, జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని స్థానిక సర్పంచ్ మంజునాథ్ గారి ఆధ్వర్యంలో విభూతిపల్లి గ్రామం లో నూతనంగా సిమెంట్ రోడ్డు వేసే కార్యక్రమంకు పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నారాయణ స్వామి, జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మంజునాథ్, వైసీపీ నాయకులు నాగేపల్లి శంకర్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు పాపన్న, మంజునాథ్, రామాంజప్ప, వసంత్, చంద్రప్ప, రవి, కోడిపల్లి అశ్వర్థ, నాగభూషణం, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



తిరుపతి ప్రెస్ క్లబ్, ఆగస్టు 14, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ను ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. గిరిబాబు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం ప్రసాద్ రెడ్డి, పి.నరేంద్ర లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. అధ్యక్షులుగా కే రాధాకృష్ణ( హన్స్ ఇండియా),కార్యదర్శిగా రామాపురం లావణ్య కుమార్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా ఎం శివయ్య ( ఫ్రీలాన్స్), ఉపాధ్యక్షులుగా కే రాధాకృష్ణ (విశాలాంధ్ర ), సంయుక్త కార్యదర్శులుగా కే భాస్కర్( వార్త),బి శ్రీనివాస ప్రసాద్( ఆంధ్రప్రభ) లతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఐఎస్‌డి ప్రసాద్ (ఫ్రీలాన్స్),సి కుమార్ (మనం),కే సాయికుమార్ (ఆంధ్రజ్యోతి), టి శ్రీనివాసులు (వార్త),ఎం ప్రవీణ్ కుమార్ (సూర్య), హరిబాబు (ఆంధ్రప్రభ),పి శేఖర్ (ఫ్రీలాన్స్ )లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గానికి పలువురు జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గం అభినందనలు తెలిపారు.

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చెయ్యాలి



పత్తికొండ ఆగస్టు 14 మనం న్యూస్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ముని నాయుడు అన్నారు సోమ వారం రాష్ట్రకమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా పత్తికొండ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్‌కు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం సమ ర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మో హన్ రెడ్డి రాష్ట్రంలో నాలుగున్నర సంవత్స రాలు పాలనాకాలం పూర్తి కావస్తున్న రాష్ట్రంలో ఎటువంటి టీచింగ్ పోస్టులను భర్తీ చేయకపోవడం అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్య అధికంగా పెరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్షంలో ఉన్న సందర్భంలో నేను అధికారం లోకి వచ్చిన ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తానన్న ముఖ్యమంత్రి ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయకపోవడం అంతరం ఏమిటని వా రు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో,జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న స్కూలు టీచర్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్య మైన విద్య అందాలంటే ఉపాధ్యాయలు ఎంతో అవసరం ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులకు విద్యను అందించడం శూన్య మని వారు ఆరోపించారు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే మెగాడీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థి సంఘాలు అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో టిఎన్ఎస్ఎఫ్ నాయ కులు మధు సాయి తదితరులు పాల్గొన్నార

## తెలుగుదేశం పార్టీ బలపరచి అభ్యర్థి విరేష్‌ను గెలిపించండి

- తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి



కౌతాళం, ఆగష్టు 14; (మనం న్యూస్): కౌతాళం మండలం బదినేహాల్ గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అయిన హెచ్చ్ విరేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వారు బదినేహల్ గ్రామంలో మొదటిగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఇంటింటికి తిరుగుతూ తెలుగు దేశం పార్టీ బలపరచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయిన విరేష్‌కు కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, కాత్రికి మాజీ సర్పంచ్ చంద్ర, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్, రమేష్ గౌడ్,ఎరిగేరి బసవరాజు, బదినేహల్ గ్రామ నాయకులు బోయ విరేష్, నరసింహులు, ఉమేష్,రంగా, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, సురేంద్ర, ఏరిగేరి విరేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- తెదేపా కర్నూలు ఇంఛార్జ్ టి.జి భరత్
- వార్డు పర్యటనలో టిజి భరత్



కర్నూలు ఆగస్టు 14మనం న్యూస్ : తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 17 వ వార్డు పరిధిలోని సీపీఎం, సీపీఐ కొట్టాలలో ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకొన్నారు. కర్నూల్లోని అమీర్ హైదర్ ఖాన్ నగర్‌తో పాటు ఈ ప్రాంతంలో కూడా సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ ఇళ్ల పట్టాల సమస్య, నీటి కుళాయిల సమస్యతో పాటు రోడ్లు, డ్రైనేజీలు లేవన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే ప్రజల ఇబ్బందులు తొలగిస్తానని భరోసా ఇచ్చారు. గతంలో ఎవ్వరూ చేయని విధంగా ప్రజలకు మంచి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. కర్నూలు అభివృద్ధి కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు. అనంతరం గౌరి గోపాల్ హాస్పిటల్‌లో ఉచితంగా చేయించే వైద్య పరీక్షల కరపత్రాలు ఇచ్చి పరీక్షలు చేపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చంద్రమోహన్, వినోద్ చౌదరి, బాబ్జి, శేఖర్, నాగన్న, చిన్న, ప్రమోద్, సూరి, అశోక్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రోగ్రాంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం



పత్తికొండ, ఆగస్టు14, మనం న్యూస్: పత్తికొండ పట్టణంలో ఐదవ సచివాలయం నందు గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా సబ్ జైల్ వెనక ఉన్న మడ్డిగేరి కుమ్మరి వీధిలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం పా ల్గొన్నారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించుకుంటూ వెళుతున్న క్రమంలో ఆ వీధుల ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మ రథం పట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ ,ఎంపిపి నారాయణదాసు,స ర్పంచ్ కొమ్ము దీపిక,జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ సర్పంచ్ సోమశేఖర్ మండల కన్వీనర్ కారం నాగరాజు, పల్లె ప్రతాప్ రెడ్డి,వార్డ్ మెంబర్ పాల భాష, మైనార్టీ వర్క్ బోర్డ్ మెంబర్ టిఎండి హుస్సేన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

- రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలో కర్నూలు



కర్నూలు, ఆగస్టు 14 మనం బ్యూరో : స్వాతంత్ర్య దినోత్సవ వే డుకలను అత్యంత వైభవంగా నిర్వ హించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధమైంది. స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ళు, పార్కింగ్ స్థలాలు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. త్రివర్ణ పథకాలు జిల్లా నలు మూలల రెప రెపలాడుతున్నాయి. కాగా భారతదే శానికి స్వాతంత్రం సిద్ధించి నేటికి 77 సంవత్సరాలు కావడంతోఅధికారపాలకవర్గాలు ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహిస్తున్నాయి.ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కర్నూలు జిల్లాలోని పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజ రుకానున్నారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ త్రివర్ణ పథకాన్ని ఆవిష్క రిస్తారు ఇదే సందర్భంగా ఆయన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు .ఆ తర్వాత ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారు.అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను, ప్రజాప్రతినిధులను ఆర్థిక శాఖ మంత్రి కలుసుకుంటారు. ఆ తర్వాత వివిధ ప్రభుత్వ శాఖలు అభివద్ధిపై శకటాల ప్రదర్శన నిర్వహిస్తాయి.ఆ తర్వాత విద్యార్థులు వివిధ సాంస్కతి కార్యక్రమాలను నిర్వహిం చనున్నారు.స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన వారికి జిల్లా ఇంచార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ప్రశంసా పత్రాలను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి సజన, జిల్లా ఎస్పీ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారు. అనంతరం ప్రభుత్వ స్టాల్స్ ను పరిశీలిస్తారు

# విద్యార్థులకు బస్సు ఏర్పాటు చేయాలి

ఆదోని, ఆగస్టు 14, మనం న్యూస్ : ఆదోని నుండి పుట్టకలమారి ఏపీ మోడల్ పాఠశాలకు మరో రెండు బస్సులు అదనంగా ఏర్పాటు చెయ్యాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్,ఏఐవైఎఫ్ ఆస్పరి మండల కార్యదర్శి రమేష్,బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆస్పరి మండలం పుట్టుకలమారి ఏపీ మోడల్ స్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు సాయంత్రం గం,,4 లకు పాఠశాల నుండి విద్యార్థి బస్ రావాలని కోరారు.ఏపీ మోడల్ స్కూలులో దాదాపు 700 మంది విద్యార్థులు మరియు వారిలో చాలామంది పాఠశాలకు రావడానికి వివిధ గ్రామాల నుండి బస్ సర్వీస్‌ను ఉపయోగిస్తున్నారని సబ్ కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు. గతంలో ఆదోని నుండి మా ఉదయం రెండు బస్సులు ఉండేవి,ఒక్కటి సాధరణ సర్వీస్ను మరియు మరొకటి విద్యార్థి బస్,ప్రస్తుతం మా పాఠశాలకు ఉ,, 7:20 గంటలకు ఒక బస్సు వస్తుండడంతో చాలామంది విద్యార్థులు సకలం లో బస్సును పట్టించుకోని పాఠశాలకు రాలేకపోతున్నారు. అని మా పాఠశాలకు వివిద గ్రామాల నుండి చాలామంది విద్యార్థులు వస్తుందన ఆదోని నుండి మా పాఠశాలకు ఫస్ట్ బస్సు ఉదయం 7బి20 రెండో బస్సు ఉదయం 7:40 గంటలకు రెండు బస్సులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాము. అదే సమయంలో మా పాఠశాలకు సాయంత్రం 4:00 గంటలకు వచ్చే విద్యార్థి బస్సు ఇప్పుడు రావడంలేదని సబ్ కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. పాఠశాల పని దినాలలో సాయంత్రం వేళ ఈ విద్యార్థి బస్సును కొనసాగించాలని అన్నారు మరియు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న డిపో మేనేజర్ రఫిక్ గారిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు అనంతరం స్పందనలో సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అర్జిని పరిశీలించిన సబ్ కలెక్టర్ రెండు మూడు రోజులు గడువు లోపు ఈ సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యోహాన్, సంజయ్, జ్ఞానేశ్వర్, పవన్, సాయి, యుగంధర్, తదితర నాయకులు పాల్గొన్నారు.




# కోడుమూరు అసెంబ్లీలో హర్ ఘర్ తిరంగా





కోడుమూరు, ఆగస్టు 14, మనం న్యూస్ : భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి 130 కోట్ల ప్రజలంతా భారతదేశానికి వచ్చినటువంటి స్వాతంత్ర సంబరాలు పాల్గొనాల ప్రతి ఒక్క భారతీయుడు జాతీయ జెండాన్ని సగర్వంగా ఎగిరేసి తన భుజాలపై చేయి వేసుకొని గర్వంగా భావించాలని ఒక ఉద్దేశంతోనే హర్ గర్ తిరంగా ఒక కార్యక్రమాన్ని ప్రకటించడం జరిగింది దానిలో భాగంగా కోడుమూరు నియోజకవర్గంలో కూడ ఈయొక్క కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం లోనీ ప్రతి ఇంటిపైన జాతీయ జెండాని ఎగరేయాలి అని ఒక ప్రధానమైనటువంటి లక్ష్యంతోనే భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి వేల్పులగోపాల్ గత మూడు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటన చేస్తూ ప్రతి గ్రామంలోనూ జాతీయ జెండాలను బహుకరించడం జరిగినది ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చ మురళినాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాలలక్ష్మణ్ నాయుడు జిల్లా కార్యదర్శి పరశురామ్ మండలాల అధ్యక్షులు బేస్తఈరన్న మల్లేష్ నాయుడు రాంపుల్లయ్య అశోక్ షణ్ముఖఆచారి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీదారులకు ఎండార్స్మెంట్ తప్పనిసరిగా అందేలా చర్యలు చేపట్టండి

- జిల్లా కలెక్టర్ డాక్టరు జి.సృజన

కర్నూలు, ఆగస్టు, 14 : మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ''జగనన్నకు చెబుదాం –స్పందన'' కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య లతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎక్కువ శాతం స్పందన అర్జీలకు సంబంధించిన ఎండార్స్మెంట్లను కేవలం వారి మొబైల్ ఫోన్లకు సదరు సమస్య పరిష్కారం అయిందన్న విషయాన్ని తెలియజేస్తున్నారని అలా కాకుండా జిల్లా/మండల స్థాయి అధికారులు అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంటును వారి కార్యాలయల వద్దకు పిలిపించి వారి చేతికి ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా/మండల స్థాయి అధికారులను ఆదేశించారు. దీని వల్ల అర్జీదారులలో సంతప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అందుకు తగిన ఆదేశాల కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు....క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా వచ్చిన దరఖాస్తులు మళ్లీ రీఓపెనింగ్.. కాకుండా అర్జీదారుడు సంతప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు.





## మానసిక వికలాంగులకు అన్నదానం



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 14. మనం న్యూస్: నంద్యాల భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవి కాంత్ బాబు ఆధ్వర్యంలో దేవరగుట్ట మాబు బాష కీర్తిశేషులు దేవరగుట్ట దస్తగిరి సాహెబ్ వర్ధంతి సందర్భంగా సోమవారం మధ్యాహ్నం సెయింట్ అన్స్ మనోవికాస్ మానసిక వికలాంగులకు,150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి. యన్. ఎస్. రాయుడు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాత మాబు కతజ్ఞతలు తెలిపారు.భాను సొసైటీ అధ్యక్షుడు ధనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే అనేక సేవ కార్యక్రమాలు చేయడానికి భాను సంస్థ ముందు ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాను సొసైటీ సభ్యులు ధనాల సుమ, ధనాల శ్వేత, విజయ్ పాల్, టి. రామకష్ణ పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు మతి



మహానంది, ఆగస్టు14, మనం న్యూస్ : మహానంది మండలం నందిపల్లి గ్రామం సమీపంలో సుధాకర్ అనే యువకుడు మతి చెందిన ట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. యువకునిది సిరివెళ్ళకు చెందిన వ్యక్తిగా తెలుస్తుంది. ప్రమాద వశాత్తు రైలుకింద పడిమతి చెందాడ లేఖ ఆత్మహత్య చేసుకున్నాడా అనేది రైల్వే పోలీసుల విచారణలో తేలాల్సి వుంది.

## భక్తిశ్రద్ధలతో గణపతి సూక్తముల మం



వెల్దుర్తి, ఆగష్టు 14, (మనంన్యూస్) : స్థానిక రాజరాజేశ్వరీ దేవాలయం (పశువుల దేవాలయం)లో విశ్రాంత ఉపాధ్యాయుడు వైయస్ రామమూర్తి, సీతమ్మ దంపతుల కుమారుడు ప్రశాంత్ కుమార్, సుచరిత దంపతుల ఆధ్వర్యంలో 33 గణపతి సూక్తముల మెం భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. అధిక శ్రావణమాసం సందర్భంగా 33 జంటలు, 33 మ ద్రవ్యాలతో, 33 గణపతి సూక్తములతో మ కార్యక్రమం చేపట్టారు. 33 గణపతి నామాలతో మ కార్యక్రమం జరిగింది. మత్యుంజయ మె కార్యక్రమం సైతం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథ రామిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సముద్రాల సురేష్, విద్యానికేతన్ పాఠశాలల నిర్వాహకులు రమణాచలం తదితరులు పాల్గొన్నారు.

## జమీయతే అహలే హదీస్ యువత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




హోళగుంద,ఆగస్టు 14,మనం న్యూస్ : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగాహోళగుంద పట్టణంలో స్థానిక తేరు బజారు నందుజమీయతే అహలె హదీస్ యువత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు జమియతే అహాలే హదిస్ యువత తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, వైద్య శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్టులు, ఈ ఎన్ టీ, మరియు దంత వైద్య నిపుణులు వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. ఇ సి జి, గర్భిణీ మరియు స్త్రీ సంబంధిత సమస్యలు మొదలగు వ్యాధులకు ఉచిత వైద్య సహాయం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ వర్తించే వ్యాధులకు మెరుగైన చికిత్స కొరకు సిఫార్సు చేయడం జరుగుతుందని ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వాహకులు అబ్దుల్ రహిమాన్, ఖాదర్, తాహెర్, అమీర్, అమాన్, జాకీర్‌లు తెలిపారు. హోలగుంద మండల ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ



మహానంది, ఆగస్టు 14, మనం న్యూస్. మహానంది మండలం బుక్కాపురం పంచాయతీలోని మజరా గ్రామమైన పుట్టుపల్లి గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేత్కర్ విగ్రహావిష్కరణ చేస్తున్నట్లు మండల వైస్ ఎంపిపి కుంచపు లక్ష్మీ నరసమ్మ, సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ లు సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీశైల నియోజక వర్గపు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.అలాగే మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తారని తెలిపారు.

# చరితెంతో....ఘనం స్వాతంత్రోద్యమంలో కర్నూలు

## వాలంటీర్ల వ్యవస్థతో ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- దేశంలో ఎక్కడ లేని విధంగా ఏ.పి.లోనే అమలు
- కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్



కర్నూలు, ఆగస్టు 14, మనం న్యూస్ : సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 45వ వార్డ్ 117వ సచివాలయం పరిదిలో ఉన్న కప్పల్ నగర్ వీధుల్లో నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ ప్రజల ఆర్థికాభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. స్థానిక 45వ వార్డులో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, స్థానిక వార్డ్ నాయకులతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. లేబర్ కాలనీ విధిలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ ఆర్థికాభివద్ధితోనే పేదల బతుకులు మారుతాయని చెప్పారు. ఈ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి మేలు చేసేలా పథకాలు తీసుకొచ్చి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డ్ వైస్సార్సీపీ నాయకులు ప్రభుదాస్, జమ్మన్న, భాస్కర్ రెడ్డి, సితార ఇర్ఫాన్, షైక్, సాదిక్, జోషి రాజ్, చందు, ఖాదర్ బాషా, రామకష్ణ, చాంద్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు ప్రభుత్వం పెద్దపీట

- నా భూమి నా దేశం కార్యక్రమంలో కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్



కర్నూలు, ఆగస్టు 14, మనం న్యూస్ : నగరంలోనీ స్థానిక ఖండేరి నందు నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో ,దామోదర సంజీవయ్య స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శిలాఫలకాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. కర్నూలు నగరంలోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో 69 లక్షలతో నాడు నేడు పనులను ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ ప్రారంభించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని వివరించారు. భావితరాల భవిష్యత్తు కోసం చిన్నారులకు పౌష్టికాహారం తోపాటు పాఠశాలలో అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేశారని తెలిపారు. కార్పొరేట్ విద్యకు సమానంగా ప్రభుత్వ విద్యను అందించి తాము ఏమీ తక్కువ కాదని పేద విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అండగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం మా భూమి నాదేశం శిలాఫలకాన్ని ప్రారంభించి అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ మరియు డిప్యూటీ మేయర్ ప్రధాన ఉపాధ్యాయలు అలాగే ఉపాధ్యాయలు మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు




కర్నూలు, ఆగస్టు 14, మనం న్యూస్ : భారత క్రికెట్ ఆటగాడు హనుమా విహారి, ఇతర ఆటగాళ్ళను కలిసి కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ఆహా కిచెన్స్‌లో సోమవారం రాయలసీమ తరుపున క్రికెట్ ఆడెందుకు విచ్చేసిన ఆటగాళ్ళకు భారత క్రికెట్ ఆటగాడు హనుమా విహారి , ఇతరు ఆటగాళ్ళను ఎమ్మెల్యే కలిలశారు.

## రాగి మానుమిట్టలో ఉపాధ్యాయుని నియమించండి

- గ్రామస్తుల ఆవేదన




కుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్: కుప్పం మండలం రాగిమాను మిట్ట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉందని గ్రామస్తులు ఎంఈఓ నీ కలిసి విన్నవించడం జరిగిందని. ఈ విషయంపై స్పందించిన ఎంఈఓ ప్రభుత్వం వద్ద డబ్బు కొరత ఉందని ఇప్పటికే కొందరు ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేక కుప్పం నియోజకవర్గంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయడం జరిగిందన్నారు. అందువల్ల గ్రామ ప్రజలకు జగనన్న ప్రభుత్వం అమ్మ ఒడి డబ్బులు ఇస్తున్నారు కదా ఆ డబ్బును గ్రామ ప్రజలు కలిసి ఒక ఉపాధ్యాయుని మీరే పెట్టుకోవాలని దురుసుగా సమాధానం ఇవ్వడం జరిగిందని గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మ ఒడి డబ్బులతో ఉపాధ్యాయులను మేము నియమించుకోవలసిన పరిస్థితులు ఉన్నప్పుడు జగనన్న ప్రభుత్వం ఉమ్మడి డబ్బులు మాకు ఎందుకు ఇవ్వడం. ఆ డబ్బుని మాకు ఇవ్వకుండా ఉపాధ్యాయులను పెట్టి వారికి జీతాలు ఇవ్వచ్చు కదా అని మండిపడ్డారు.


- నాటి రాజధానిలో ఎన్నో మార్పులు

కర్నూలు, ఆగస్టు 14, మనం బ్యూరో : ఆంధ్ర రాష్ట్ర రాజధాని రాయలసీమ తలమానికమైన కర్నూలు జిల్లా ఎంతో ప్రాశస్త్యం పొందింది. కర్నూలు జిల్లా నాటినుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులు, మార్పులు చేర్పులు జరిగాయి, భారతదేశాన్ని ఎంత మంది పరిపాలించారు అందరూ కర్నూలు జిల్లాను పరిపాలించిన వారే. ఒకప్పుడు కందినవోలుగా పిలిచే ఈ కర్నూలు జిల్లా కాలక్రమేనా కర్నూల్‌గా మారింది .ఇక్ష్వాకు రాజులలో మొదటి వారైనా బాహుబలి శాంతమూలిని కాలంలో మహాతల వరస్కంద నాగుడు ఈ పట్టణాన్ని నిర్మించాడని ఆయన పేరు మీదే ఈ పట్టణానికి స్కందనప్రోలు అని పేరు వచ్చిందని కొందరు పేర్కొంటారు . కాలక్రమేనా కందనవోలుగా ఆ తర్వాత కర్నూలుగా మారిందని ఒక వాదన.కర్నూలు జిల్లాను క్రీస్తుకు పూర్వమే మందులు పరిపాలించినట్లు సాక్షాధారాలను లభిస్తున్నాయి.అలాగే నందుల పాలన అంతమైన తర్వాత చంద్రగుప్త మౌర్యుడు అతని కుమారుడు బిందుసారుడు కూడా పరిపాలించారు.ఈ ప్రాంతాన్ని ఆర్యపుత్ర ప్రాంతంగా పిలిచేవారు.సువర్ణగిరిని రాజధానిగా చేసి తన వారసుడిని నియమించారు.ఆ సువర్ణగిరిగే నేటి పత్తికొండలోని జొన్నగిరి అని చరిత్రకారులు చెబుతారు.మౌర్యుల అనంతరం ఈ ప్రాంతం శాతవాహనుల ఆధీనంలోకి వచ్చింది .నందికొట్కూరు తాలూకాలోని శాతానికోట వారి పరిపాలన గుర్తు అనంతరం మహాసేనాధిపతి స్కంద నాగు పల్లవ సామ్రాజ్యాన్ని ప్రతిష్టించాడు.అతని పేరుతోనే కందనవోలు నిర్మితమైనట్లు కొందరి చరిత్రకారుల వాదన.అతని తర్వాత పశ్చిమ చాళుక్య పాలకులైన చంద్రాదిత్తుడు ,ఆదిత్యుడు విక్రమా దిత్యుడు, పల్లవులను ఓడించి సామ్రాజ్యాన్ని స్థాపించారు .క్రీస్తుశకం 642 తర్వాత కర్నూలు ప్రాంతం చాళుక్యులు ఆదోనిలోకి వచ్చింది .అనంతరం తెలుగు చోళులు, కళ్యాణ్ చాళుక్యులు వెలనాటి చోళులు, యాదవులు, కాకతీయులు రెడ్డి రాజులు, విజయనగర రాజులు పరిపాలించారు.అనంతరం నవాబుల ఆధీనంలోకి వచ్చింది .అఖిల భారత జాతీయ కాంగ్రెస్ స్థాపనతో జిల్లాలో రాజకీయ చైతన్యం ప్రారంభమైంది.1885లో బొంబాయిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ ప్రథమ సమావేశానికి కర్నూలు నుండి ఎవరు హాజరు కాలేదు .అయితే 1986 నుంచి స్వాతంత్ర సిద్ధించే వరకు కాంగ్రెస్ సమావేశాలకు ఇక్కడి నుండి నాయకులు జాతీయ భావాలు ప్రచారం చేశారు.1986 కలకత్తా సమావేశానికి నవాబు గులాం రసూల్ ఖాన్, వి సుంకిరెడ్డి, పి చెంచు రెడ్డి, ఎం గోవిందారెడ్డి ,1887లో మద్రాస్ సమావేశానికి హుస్సేన్ బేగ్, హుస్సేన్ ఖాన్, మీర్జా హుస్సేన్ బేగ్, సుబ్బన్న చెట్టియార్, శ్రీరామ్ సింగ్, 1989లో బొంబాయి సమావేశానికి సి బుడ్డప్ప హాజరయ్యారు కర్నూలు జిల్లా కాంగ్రెస్ తొలి సమావేశం 1914 ఆగస్టు 22 తేదీ ఎస్వీ నరసింహారావు అధ్యక్షతన జరిగింది స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా ఎంతోమంది జిల్లా నుంచి నాయకులు పాల్గొన్నారు.కర్నూలు జిల్లా నుంచి మద్రాసులో ఇది స్లేటివ్ కౌన్సిల్ గా గాడి చర్ల హరిసర్వోత్తరావు కాంగ్రెస్ పార్టీ తరపున శిరభారెడ్డి జస్టిస్ పార్టీ తరపున లెజిస్టిట్యూట్ కౌన్సిల్కు ఎన్నికయ్యారు.1928లో సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా కర్నూల్ మున్సిపాలిటీ తీర్మానాన్ని ఆమోదించింది .1928 నవంబర్ 17 ,18 తేదీలలో నంద్యాలలో జరిగిన అఖిల పక్ష సమావేశానికి అనిబిసెంట్, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్, టంగుటూరి ప్రకాశం పంతులు, కాశీనాథ్ నాగేశ్వరరావు ,సి దొరై స్వామి అయంగావి రామదాసు కొండా వెంకటప్పయ్య గాడిచర్ల హరిసర్వోత్తమరావు దువ్వూరి సుబ్బమ్మ తదితర ప్రముఖులు పాల్గొన్నారు .స్వాతంత్ర సమపార్జన చర్చ తో పాటు హరిసర్వోత్తమరావు ప్రతిపాదన మేరకు అప్పటి వరకు దత్త మండలాలుగా వ్యవహరిస్తున్న ప్రాంతాన్ని రాయలసీమగా





నామకరణం చేశారు.1929లో ఖద్దరు ఉద్యమంలో భాగంగా గాంధీజీ రెండవసారి జిల్లాలో పర్యటించి పత్తికొండ బహిరంగ సభలో ప్రసంగించారు. ఉపసత్య గ్రహం ప్రభావం జిల్లాలో స్వల్పంగా ఉన్నప్పటికీ విదేశీ వస్త్ర బహిష్కరణ మద్యపాన నిషేధం వంటి ఉద్యమాలు జిల్లాలో విజయవంతమయ్యాయి.కాంగ్రెస్ అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ 1935 నవంబర్లో నంద్యాల ,పాణ్యం, కర్నూలు ,ఆదోని ప్రాంతాల్లో పర్యటించి కార్యకర్తలను ఉత్తేజితులు చేశారు.1937లో జరిగిన ఎన్నికల్లో జి లక్ష్మణ స్వామి రావు, సర్దార్ నాగప్ప, జి వెంకటరెడ్డి గెలుపొందారు. గాంధీజీ పిలుపును అనుసరించి వ్యక్తి సత్యాగ్రహం లో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు .1943 లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్‌లో జిల్లా నుంచి శివశంకర పిల్లే యదార్థుడు పాల్గొన్నారు.1946 మార్చిలో మద్రాసు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కర్నూలు జిల్లా నుంచి నివర్తి వెంకట వెంకటసుబ్బయ్య, సర్దార్ నాగప్ప ,జి వెంకటరెడ్డి, ఎన్.శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు.అందులో శంకర్ రెడ్డి ప్రకాశం పంతులు మంత్రివర్గంలో పార్లమెంటరీ సెక్రెటరీగా నియమితులయ్యారు .1946లో భారత రాజ్యాంగ చట్టాన్ని తయారు చేయడానికి జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో సర్దార్ నాగప్ప ఎన్నికయ్యారు. భారతదేశంలో ఏకైక స్వదేశీ సంస్థానం కర్నూలు జిల్లాలోని బనగానపల్లె స్టేట్ నవాబు సయ్యద్ మీర్ ఫజల్ ఖాన్ ఈరంకుశ పాలన అంతమొందించేందుకు ప్రముఖులు చేసిన పోరాట ఫలితంగా 1948 ఫిబ్రవరి 18న బనగానపల్లె స్టేట్ విలీనమైంది.స్వాతంత్రానంతరం తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం జరిగింది .1953 అక్టోబర్ ఒకటో తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో ఘనంగా జరిగాయి .ఈ ఉత్సవాలకు అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూతో పాటు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ కూడా హాజరయ్యారు.అప్పటినుంచి 1956 నవంబర్ ఒకటో తేదీ వరకు కర్నూలు రాజధానిగా వెలుగుంది ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా పదవి స్వీకారం చేశారు .రాజకీయ ఉద్దండెలతో కర్నూలు రాజధానిగా తొలి ప్రభుత్వం ఏర్పడింది టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం వీగిపోవడం వల్ల ప్రభుత్వం రాజీనామా చేయవలసి వచ్చింది .1954 నవంబర్ 16 నుండి 1955 మార్చి 27 వరకు ఆంధ్రలో రాష్ట్రపతి పాలన విధించారు 1955 ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు మధ్యంతర ఎన్నికలు జరిగాయి .కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం 1956 అక్టోబర్ 31 వరకు కొనసాగింది 1956 నవంబర్ 1 నుండి ఆంధ్రప్రదేశ్ అవతరణలో కర్నూల్ నుండి హైదరాబాద్కు రాజధాని తరలి వెళ్ళింది. రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్ర రాజధాని హైదరాబాదు నుండి విజయవాడకు తరలి వెళ్ళింది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం కన్నుల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారుఉమ్మడి కర్నూలు జిల్లాలో నాటి కార్యాలయాలు నేటి కార్యాలయాలు వివరాలు ఇలా ఉన్నాయి. నేటి జిల్లా కోర్టు ఆనాటి రాష్ట్ర శాసనసభ, మెడికల్ కళాశాల.



సెక్రటేరియట్ కెవిఆర్ కళాశాల ..రాజభవన్ ఎస్టీ బీసీ కళాశాల ముఖ్య మంత్రి నివాస కార్యాలయం కలెక్టర్ బంగ్లా రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నివాసం ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎమ్మెల్యే క్వార్టర్స్, మెడికల్ కళాశాల హాస్టల్ మెన్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్, జిల్లా పరిషత్ లోకల్ అడ్మిస్ట్రేటివ్ సెక్రటేరియట్ వసతి కొరత వల్ల అప్పుడు స్థానికం గా ఉన్న భవనాలన్నిటిని కార్యాలయాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల ని వాసం కోసంఉపయోగించుకున్నారు. కర్నూల్ నుండి జిల్లా పరిషత్‌ను బనగానపల్లెకు తరలిం చారు.అలాగే కలెక్టర్ కార్యాల యాన్ని ప్రస్తుతం నంద్యాలలోఉన్న ఆర్డీవో కార్యాలయానికి తర లించారు. ఉద్యోగులు కోసం సుమారు 4000 తాత్కాలి కట్టేటను ఏర్పాటు చేశారు. అందుకే ఆ కాలంలో ఆంధ్ర రాష్ట్ర రాజధానిని టెంట్ క్యాపిటల్‌గా పిలిచేవారు.ప్రస్తుతం కర్నూల్ నగరంలో ఉన్న ఏబిసి క్యాం పు క్వార్టర్ల స్థానంలో నాడు తాత్కాలిక షెడ్లు ఉండేవి .తొలి విద్యాసంస్థ నంద్యాలలో బాలుర బోర్డింగ్ హై స్కూల్ .తొలి రైల్వే బ్రిడ్జి తుంగభద్ర నదిపై మంత్రాలయం వద్ద నిర్మించారు.జిల్లాలో మొదటి కళాశాల ఉస్మా నియా కళాశాల.జిల్లాలో మొదటి పంచాయతీ కోడుమూరు .జిల్లా పరిష త్ తొలి చైర్మన్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి.తొలి పార్లమెంటు సభ్యులు కర్నూలుకు హెచ్ సీతారాంరెడ్డి.నంద్యాలకు శేషగిరిరావు.మొట్టమొదట కరెంటు పట్టణానికి విద్యుత్ వెలుగు వచ్చింది.రాయలసీమలో అతిపెద్ద మార్కెట్ యార్డు ఆదోని .మెడికల్ కళాశాల తొలి ప్రిన్సిపల్ డాక్టర్ సి వెంకటరామయ్య. రాష్ట్రవిభజన తర్వాత 2014 లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కర్నూలు పార్లమెంటుకు బుట్టా రేణుక, నంద్యాల పార్లమెంటుకు ఎస్పీవై రెడ్డి వైసీపీ అభ్యర్థులుగా విజయం సాధించారు . అసెంబ్లీ ఎన్నికలలో వైసిపి శాసనసభ్యులుగా కర్నూల్ నుండి ఎస్వి మోహన్ రెడ్డి, కోడుమూరు నుండి మనీ గాంధీ, శ్రీశైలం నుండి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నందికొట్కూరు నుండి ఐజయ్య, పాణ్యం నుండి గౌరు చరిత ఆదోని నుండి వై సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం నుండి వై బాలనాగిరెడ్డి, ఆలూరు నుండి గుమ్మనూరు జయరాం నంద్యాల నుండి భూమా నాగిరెడ్డి ఆళ్లగడ్డ నుండి భూమా అఖిలప్రియ డోన్ అసెంబ్లీ నుండి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గెలుపొందారు .అలాగే టిడిపి శాసనస భ్యులుగా బనగానపల్లె నుండి బీసీ జనార్దన్ రెడ్డి, పత్తికొండ నుండి కేఈ కష్ణమూర్తి ,ఎమ్మిగనూరు నుండి జయ నాగేశ్వర్ రెడ్డి ఎన్నికయ్యారు .ఎన్నికల్లో గెలుపొందిన కే ఏ కష్ణమూర్తి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.అలాగే వైసిపి నుండి గెలుపొందిన భూమా అఖిలప్రియ టిడిపిలో తర్వాత పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో కర్నూల్ పార్లమెంటుకు డాక్టర్ సంజీవ్ కుమార్ ,నంద్యాల పార్లమెంటుకు పోచ బ్రహ్మానందరెడ్డి వైసీపీ అభ్యర్థులుగా గెలుపొందగా.జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు 14 మంది వైసీపీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొంది జిల్లాలో రికార్డు సష్టించారు.కర్నూల్ అసెంబ్లీ నుండి హాఫీజ్ ఖాన్, కోడుమూరు నుండి డాక్టర్ సుధాకర్ ,ఎమ్మిగనూరు నుండి చెన్నకేశవరెడ్డి ,ఆలూరు నుండి గుమ్మనూరు జయరాం, ఆదోని వై సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం నుండి వై బాలనాగిరెడ్డి ,పత్తికొండ నుండి శ్రీదేవి, పాణ్యం నుండి కాటసాని రాంభూపాల్ రెడ్డి, బనగానపల్లి నుండి కాటసాని రామిరెడ్డి ఆళ్లగడ్డ నుండి గంగుల బి జె యేంద్ర నాథ్ రెడ్డి, శ్రీశైలం నుండి శిల్పా చక్రపాణి రెడ్డి ,నంద్యాల నుండి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, నందికొట్కూరు నుండి ఆర్థర్ ఎన్నికయ్యారు .వైసీపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో జిల్లా నుండి ఎంపికైన బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ఆర్థిక శాఖ మంత్రి గా, గుమ్మనూరు జయరాం కార్మిక శాఖ మంత్రిగా బాధ్యత నిర్వహిస్తున్నారు.

## మెడికల్ సీట్లు 100% కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలి

- 107,108 జీవోలను రద్దు చేసి,పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే నంద్యాల ప్రభుత్వం మెడికల్ కళాశాలను ముట్టడిస్తాం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్
- నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలతకి వినతిపత్రం అందజేత



నంద్యాల,ఆగస్టు 14, మనం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఐదు మెడికల్ కళాశాలలో 100% కన్వీనర్ కోటాలో సీట్లను భర్తీ చేయాలని,107,108 జీవోలను రద్దు చేయాలని, బీ,సీ కేటగిరీలను రద్దు చేసి రిజర్వేషన్ల ప్రకారమే సీట్లను భర్తీ చేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు నంద్యాల పట్టణంలో ఉన్నటువం టి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ స్వర్ణలత కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్య దర్శి ధనుంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ పేద మెరిట్ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే 107,108 జీవోలను రద్దు చేయాలని, ఏపీలో నూతనంగా ప్రారంభిస్తున్న ఐదు ప్రభుత్వం మెడికల్ కళాశాలలో 100% సీట్లను కన్వీనర్ కోటాలోనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెరిట్ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడా నికి కుట్రలు చేసి బి,సి కేటగిరీలు చేసి 107,108 జీవోలను తీసుకొని వచ్చి 50% సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేసి 50% సీట్లను అమ్ము కోవడానికి కుట్రలు చేస్తుందని వారు తెలిపారు. నంద్యాల జిల్లాలో కూడా ఏర్పాటు అవుతున్నటువంటి మెడికల్ కళాశాలలో 100% సీట్లను పేద మెరిట్ విద్యార్థులకు కన్వీనర్ కోటలోనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్లను అమ్ముకునే ప్రయత్నం చేసి పేద విద్యార్థులకు అన్యాయం చేస్తే ఏఐఎస్ఎఫ్‌గా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. కన్వీనర్ కోటాలో సీట్లను భర్తీ చేయకుండా మెడికల్ సీట్లను అమ్ముకుంటే రానున్న రోజుల్లో మెడికల్ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు సిదమవుతామని, అవసరమైతే నంద్యాల ప్రభుత్వం మెడికల్ కళాశాలను ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి పాల్గొన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా

- కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, ఆగస్టు 14, మపం న్యూస్ : నంద్యాల పటణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమున్ పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలుకొని కార్యక్రమ ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయిధ దళాల మార్చ్ ఫాస్ట్, సీటింగ్ అరేంజ్మెంట్, పాఠశాల విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిఆర్డి ఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్ , వ్యవసాయం స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, రవాణా, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్, అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించనున్నారు. అలాగే సంబంధిత శాఖలన్నీ కూడా తాము చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలపై చేస్తున్న ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్వో పుల్లయ్య, ఏఎస్పి వెంకట్రాముడు, సంబంధిత అధికారులు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టరుకు వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సాయి దళాల మార్చ్ ఫాస్ట్ ను పరిశీలించే నిమిత్తం ఏర్పాటు చేసిన పరిశీలన వాహనాన్ని కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిఎస్పి మహేశ్వర్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట వున్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి

కాణిపాకం, ఆగస్టు 14, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న చిత్తూరు డి.ఎఫ్.ఓ చైతన్య కుమార్ రెడ్డి గారు, స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ సురేష్, ఫారెస్ట్ అధికారులు, పాల్గొన్నారు.

## అధికార పార్టీ తొత్తులుగా అధికారులు

- టిడిపి అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణపై న్యాయపోరాటం
- ఆర్డీవోకు అప్పీలు చేసిన న్యాయం జరగలేదు
- నామినేషన్ల తిరస్కరణ పై హైకోర్టులో పిటిషన్



కుప్పం, ఆగస్టు 14, మనం న్యూస్: : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ గుడిపల్లి,రామకుప్పం, మండలాల్లో 6 వార్డు లకు ఉప ఎన్నికలు జరుగుతుందని స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల తరహాలోనే ఉప ఎన్నికల్లోను వైసీపీ అధికార దుర్వినియోగచేస్తున్నారనిఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఎన్నికల బరిలోని టిడిపి అభ్యర్థులకు బెదిరింపులు చేస్తూ టిడిపి అభ్యర్థుల కిడ్నాప్ వైసిపి యత్నం చేశారని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని కుప్పంలో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని ఓటర్ల వెరిఫికేషన్ నామమాత్రంగానే జరుగుతుందని రామకుప్పం మండలం ఉన్సిగాని పల్లి 92వ బూత్ లో 42 దొంగ ఓట్లును కుప్పంలో వైసిపిదొంగ ఓట్ల బాగోతంపై రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినామని శాంతిపురం మండలం దండికుప్పం వార్డు ఉప ఎన్నిక టిడిపికి ఏకగ్రీవం ఉప ఎన్నికల్లో మూడు వార్డుల్లో టిడిపి అభ్యర్థులు పోటీ లో ఉన్నారని రామకుప్పం, గుడిపల్లి మండలాల్లో రెండు వార్డులకు సంబంధించి టిడిపి నామినేషన్లను తిరస్కరించారని, ఎమ్మెల్సీ ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఉందని ప్రజలే ఓట్ల ద్వారా తెలిపారని ఉద్యోగులను అధికార పార్టీ కాపాడదని ప్రజాస్వామ్యం బద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలనిఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు



## ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్.. సఫారీ జట్టులో

# నలుగురు యువ కెరటాలు

వచ్చే ఏడాది టీ20 వరల్ కప్ లక్ష్యంగా సఫారీ బోరు అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాతో పొట్టి సిరీస్‌కు యువ ఆటగాళ్లను ఎంపిక చేసింది. అందులో డెవాల్ బ్రెవిస్, డొనవాన్ ఫెరెరాగెరాల్ కొయెట్జీ( మాథ్యూ బ్రీట్జ్కే)లు ఉన్నారు. ఈ నలుగురు ఈ సిరీస్తో పొట్టి ఫార్మాట్లో అరంగేట్రం చేయనున్నారు. స్పిన్నర్ కేశవ్ మహరాజ్ రెండో టీ20 కల్లా జట్టుతో కలువనున్నాడు. అయితే.. సోమవారం ప్రకటించిన 15 మంది బృందంలో స్టార్ ఆటగాళ్లు క్వింటన్ డికాక్, డేవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్, కగిసో రబడా, అన్రిచ్ నొర్జెలకు చోటు దక్కలేదు. వరల్ కప్ నేపథ్యంలో ఈ ఐదుగురు వన్డే సిరీస్కు అందుబాటులో ఉండనున్నారని సెలెక్టర్లు తెలిపారు. దేశవాళీలో, ఇతర లీగ్స్లో ఈ యంగ్స్టర్స్ నిలకడగా రాణిస్తున్నారు. అందుకనే వీళ్లను ఎంపిక చేశాం. అంతర్జాతీయంగా వీళ్ల ప్రదర్శనపై అంచనాకు రావడానికి ఈ సిరీస్ ఉపకరిస్తుంది అని కోచ్ రాబ్ వాల్టర్ వెల్లడించాడు. స్టార్ ఆటగాళ్లకు కొదవలేకున్నా ఇప్పటివరకూ ఒక్క వరల్ కప్ గెలవని జట్టు ఏదంటే..? అది దక్షిణాఫ్రికానే. దురదృష్టం కూడా వెన్నంటే ఉండడంతో ఆ జట్టు ఒక్క ఐసీసీ ట్రోఫీని ముద్దాడలేకపోయింది. అందుకని యువ జట్టును సిద్ధం చేయడానికి పావులు కదుపుతోంది. అండర్ -19 వరల్ కప్లో ఇరగదీసిన బ్రెవిస్ సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఐపీఎల్లోనూ ఈ రైట్ హ్యాండర్ ముంబై ఇండియన్స్ తరఫున మెరుపు ఇన్నింగ్స్లు ఆడాడు. డెవాల్ బ్రెవిస్అంతేకాదు స్వదేశంలో జరిగిన టీ20లో అత్యధిక పరుగుల రికార్డు అతడి పేరు మీదే ఉంది. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ మొదటి సీజన్లో బ్రెవిస్ 57 బంతుల్లోనే 162 రన్స్ కొట్టాడు. డొనవాన్ ఫెరెరా, గెరాల్ కొయెట్జీ, మాథ్యూ బ్రీట్జ్కేలు కూడా ఈమధ్య నిలకడగా రాణిస్తున్నారు. అందుకని సెలెక్టర్లు వీళ్ల వైపు మొగ్గు చూపారు. ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ ఆగస్టు 30న మొదలవ్వనుంది. ఆ తర్వాత ఐదు వన్డేల సిరీస్ సెప్టెంబర్ 7న ఆరంభం కానుంది.

# మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో శ్రీలంక క్రికెటర్‌కు షాక్



సచిత్రా సేనానాయకే

క్రికెటర్కు షాక్.. విదేశీ పర్యటనలపై నిషేధం శ్రీలంక మాజీ క్రికెటర్ సచిత్రా సేనానాయకేకు భారీ షాక్ తగిలింది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అతడిపై కొలంబోలోని స్థానిక కోర్టు ఆంక్షలు విధించింది. సేనానాయకే విదేశాలకు వెళ్లడంపై 3 నెలల నిషేధం ప్రకటించింది. ఈ విషయాన్ని ఇమ్మిగ్రేషన్...

మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో శ్రీలంక మాజీ క్రికెటర్కు షాక్.. విదేశీ పర్యటనలపై నిషేధం

శ్రీలంక మాజీ క్రికెటర్ సచిత్రా సేనానాయకే)కు భారీ షాక్ తగిలింది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అతడిపై కొలంబోలోని స్థానిక కోర్టు ఆంక్షలు విధించింది. సేనానాయకే విదేశాలకు వెళ్లడంపై 3 నెలల నిషేధం ప్రకటించింది. ఈ విషయాన్ని ఇమ్మిగ్రేషన్ అధికారులకు తెలియజేసింది. రెండేళ్ల క్రితం లంక ప్రీమియర్ లీగ్‌లో సేనానాయకే మ్యాచ్ ఫిక్సింగ్కు పాల్పడ్డాడు. టోర్నీ సమయంలో మ్యాచ్ ఫిక్సింగ్ చేయా ల్సిందిగా ఇద్దరు ఆటగాళ్లతో అతను ఫోన్లో మాట్లాడాడు. దాంతో అతడిపై కేసు నమోదైంది. ఆఫ్ స్పిన్నర్ అయిన సేనానాయకే బౌలింగ్ ఆల్రౌండర్గా శ్రీలంక జట్టులోకి వచ్చాడు. అయితే.. అతడి నాలుగేళ్లకే అతడి కెరీర్ ముగిసింది. 2012 నుంచి 2016 మధ్య అతను 49 వన్డేలు, 24 టీ20, ఒకే ఒక టెస్టు ఆడాడు.

అయితే.. 2014 జూలైలో ఇంగ్లండ్ వివాదాస్పద బౌలింగ్ యాక్షన్‌తో సేనానాయకే వార్తల్లో నిలిచాడు. దాంతో నాలుగు నెలల పాటు అంతర్జాతీయ మ్యాచుల్లో మళ్లీ బౌలింగ్ చేయకుండా ఐసీసీ అతడిపై నిషేధం విధించింది. అదే ఏడాది డిసెంబర్లో మళ్లీ సేనానాయకే బౌలింగ్ చేసేందుకు అనుమతి లభించింది.

# ఆసియా కప్‌తో రాహుల్, శ్రేయస్ అయ్యర్ రీ ఎంట్రీ!..


వరల్ కప్ ముందు టీమిండియాను స్టార్ ఆటగాళ్ల ఫిట్నెస్ వేధిస్తోంది. నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ (పునరాగమనంపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఆసక్తికర వ్యాఖ్యలు... వరల్ కప్ ముందు టీమిండియాను స్టార్ ఆటగాళ్ల ఫిట్నెస్ వేధిస్తోంది. నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న కేఎల్ రాహుల్ శ్రేయస్ అయ్యర్ పునరాగమనంపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. శస్త్రచికిత్సల అనంతరం కోలుకొని అంతర్జాతీయ మ్యాచుల్లో సత్తా చాటడం సవాలుతో కూడుకున్నది అన్నాడు. అయితే.. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ మాత్రం అందుకు భిన్నంగా స్పందించాడు. గాయాలతో జట్టుకు దూరమైన ఆటగాళ్లకు స్వదేశంలో జరుగుతున్న వన్డే ప్రపంచ కప్లో అవకాశం ఇస్తామని వెల్లడించాడు.



మనం సినిమా manamcinema

## నా పెద్దన్నయ్య బాలకృష్ణ లేకుండా అసాధ్యం..

# భగవంత్ కేసరిపై అర్జున్ రాంపాల్



బాలకృష్ణ , అనిల్ రావిపూడి కాంబినేషన్లో వస్తున్న చిత్రం భగవంత్ కేసరిఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. నా పెద్దన్నయ్య బాలకృష్ణ లేకుండా అసాధ్యం.. భగవంత్ కేసరిపై అర్జున్ రాంపాల్ టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ అనిల్ రావిపూడి కాంబినేషన్లో వస్తున్న చిత్రం భగవంత్ కేసరి మాస్ యాక్షన్ ఎంటర్టైనర్గా ఎన్బీకే 108 ప్రాజెక్టు వస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. పెళ్లి సంద్ద ఫేం శ్రీలీల కీలక పాత్రలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా అప్డేట్ వచ్చింది. అర్జున్ రాంపాల్ పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా షేర్ చేసుకున్నాడు. ఇది నా సినిమా భగవంత్కేసరి షూటింగ్ పూర్తయిన సమయం. నా తొలి తెలుగు సినిమా షూటింగ్ కోసం ఇక్కడికి వచ్చినప్పుడు నేను చాలా ఉద్వేగానికి లోనయ్యాను. షూటింగ్ పూర్తి స్థాయిలో జరిగిందని.. నేనిప్పుడు చాలా నిశ్చింతగా చెప్పగలను. నా పెద్ద అన్నయ్య బాలకృష్ణ శక్తి లేకుండా ఇదంతా సాధ్యం కాదు. బ్రో మీ అద్భుతమైన శక్తికి, ప్రేమకు ధన్యవాదాలు. లవ్‌యూ. నా ప్రియమైన తమ్ముడు అనిల్ రావిపూడికి ధన్యవా దాలు. షూటింగ్ పూర్తయిన సందర్భంగా బాలయ్యను అర్జున్ రాంపాల్ ఆత్మీయంగా హగ్ చేసుకున్నాడు.



# డైరెక్టర్‌గా దిశా పటానీ.. ఇంప్రెసివ్‌గా ఫస్ట్ లుక్

బాలీవుడ్ భామ దిశా పటానీ లోఫర్ తర్వాత హిందీ సినిమాలతో బిజీ అయిపోయింది. ఇప్పటివరకు నటిగా అందరికీ వినోదాన్ని అందిస్తూ.. బాలీవుడ్లో ఉన్న హాటెస్ట్ నటీమణుల్లో ఒకరిగా లీడింగ్ పొజిషన్లో నిలిచింది. డైరెక్టర్గా దిశా పటానీ.. ఇంప్రెసివ్గా ఫస్ట్ లుక్ లోఫర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్ డెబ్యూ ఇచ్చి తెలుగు ప్రేక్షకులను పలుకరించింది బాలీవుడ్ భామ దిశా పటానీ . ఈ యూపీ సుందరి ఆ తర్వాత హిందీ సినిమాలతో బిజీ అయిపోయింది. చాలా కాలం తర్వాత ప్రస్తుతం తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్టు ప్రభాస్ టైటిల్ రోల్లో తెరకెక్కుతున్న ప్రాజెక్టు కే 2898 ఏడీలో ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఇప్పటివరకు నటిగా అందరికీ వినోదాన్ని అందిస్తూ.. బాలీవుడ్లో ఉన్న హాటెస్ట్ నటీమణుల్లో ఒకరిగా లీడింగ్ పొజిషన్లో నిలిచింది. దిశా పటానీ ఇక తనలోని డైరెక్టర్ని అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. ఈ భామ ఓ మ్యూజిక్ వీడియోతో డైరెక్టర్గా డెబ్యూ ఇస్తుంది. మ్యూజిక్ వీడియో సాంగ్ ఫస్ట్ లుక్ను షేర్ చేసింది దిశాపటానీ. బ్లూ కలర్ పొట్టి డ్రెస్లో ఉన్న దిశా పటానీ సముద్ర అలల మధ్య కూర్చొని చల్లటి గాలులను ఆస్వాదిస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. మీరు నియంత్రించలేని వాటిని వదిలేస్తే.. అది మీకు స్వేచ్ఛనిస్తుంది. నేనెందుకు బాధపడాలి సాంగ్ టీజర్ను ఆగస్టు 16న అఫీషియల్ యూట్యూబ్ ఛానల్లో రిలీజ్ చేయనున్నట్టు తెలియజేసింది. వయు రాసిన ఈ పాటను వైభవ్ పణి కంపోజిషన్లో నిఖితా గాంధీ పాడింది. ఇప్పటివరకు గ్లామర్ డాల్గా ఓ మెరుపు మెరిసిన దిశాపటానీ ఈ పాటతో డైరెక్టర్గా ఎలాంటి స్కిల్స్ చూపించబోతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. దిశా పటానీ ప్రస్తుతం హిందీలో యోధ, తమిళంలో కంగువ సినిమాల్లో నటిస్తోంది.

## షారుఖ్ ఖాన్ వర్సెస్ అనుష్క.. బాక్సాఫీస్

# క్రేజీ ఫైట్



బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ పఠాన్తో గ్రాండ్ రీఎంట్రీ ఇచ్చి బాక్సాఫీస్ దుమ్ము దులిపేశాడు కింగ్ ఖాన్. అనుష్కా శెట్టి కూడా లాంగ్ గ్యాప్ తర్వాత సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తుంది. బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ సినిమా వస్తుందంటే బాక్సాఫీస్ వద్ద క్రేజ్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక అరుంధతి, భాగమతి, దేవసేనగా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్గా నిలిచింది అనుష్కా శెట్టి చాలా గ్యాప్ తర్వాత పఠాన్తో గ్రాండ్ రీఎంట్రీ ఇచ్చి బాక్సాఫీస్ దుమ్ము దులిపేశాడు కింగ్ ఖాన్. అనుష్కా శెట్టి కూడా లాంగ్ గ్యాప్ తర్వాత శెట్టి మిస్టర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తుంది. శారుఖ్ ఖాన్ టైటిల్ రోల్లో నటిస్తోన్న చిత్రం 'జవాన్' (సెప్టెంబర్ 7న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ గతంలోనే ప్రకటించారు. తాజాగా మహేశ్ బాబు పీ డైరెక్షన్లో వస్తున్న అనుష్కా శెట్టి సినిమా కూడా ఇదే తేదీన రాబోతుందని క్లారిటీ వచ్చేసింది. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుండటంతో బాక్సాఫీస్ వద్ద షారుఖ్ ఖాన్, అనుష్కాశెట్టి సినిమాల మధ్య పోటీ ఎలా ఉండబోతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.'జవాన్' చిత్రాన్ని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి కీలక పాత్ర పోషిస్తున్నాడు. జవాన్ నుంచి విజయ్ సేతుపతి క్యారెక్టర్ను పరిచయం చేస్తూ.. క్యాప్షన్తో లుక్ షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న జవాన్లో ప్రియమణి, సన్యా మల్హోత్రా, సునీల్ గ్రోవర్ కీలక పాత్రలలో నటిస్తుండగా.. బాలీవుడ్ భామ దీపికా పదుకొనే అతిథి పాత్రలో కనిపించనుంది. హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న ఈ మూవీని షారుఖ్ ఖాన్ హోంబ్యానర్ రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై గౌరీఖాన్ తెరకెక్కిస్తోంది. శెట్టి మిస్టర్ డిఫరెంట్ బ్యాక్గ్రౌండ్ నుంచి వచ్చి సోలో లైఫ్ లీడ్ చేస్తున్న మిస్టర్ పొలిశెట్టి, మిస్ పొలిశెట్టి మధ్య సాగిన ఫన్నీ లవ్ ట్రాక్తో సినిమా ఉండబోతున్నట్టు ఇప్పటికే లాంఛ్ చేసిన టీజర్, పాటలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.